నేటి కందం- నేటికి అందం

కేరింతలతో మనుజుల
తీరగు స్వాస్థ్యమ్ము కొరకు తెలగాణములో
"నారోగ్యపు"దీక్షను గొన
"వారోత్సవము"లను ప్రభుత ప్రారంభించెన్ !!

(తెలంగాణా రాష్ట్రంలో "ఆరోగ్య వారోత్సవాలను" ( హెల్త్ వీక్ ను)ను ప్రభుత్వం జరుపుతున్నది.)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com    ఎడిటర్: భైస దేవదాస్ సెల్:9000065433    E-mail:netinijam93@gmail.com

చురక

నాదర్ గుల్ భూముల్లో
నడుస్తుంటే కోర్టు కేసు
నేడు ఎలా కబ్జా చేయ
నాచుపెట్టె రియల్ రేసు
ఎన్నో వేల కోట్ల విలువ
ఎలా వారి హస్తగతం
చేయాలని చూస్తున్నది
సర్కారు మనోగతం



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 7-4-2026  NETI NIZAM Telugu Daily,  RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026.  Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001.  సంపుటి :32  సంచిక:186  పేజీలు:6  వెల: రూ.1/-


## యూసీసీ, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై అందరూ చర్చిస్తున్నారు: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:ఉమ్మడి పౌరస్మృతి, వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి తమ ప్రభుత్వం పాజిటివ్ కోణంలో ఆలోచిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ పార్టీ అమలు చేయాల్సిన ఎజెండాల్లో ఆ రెండూ మిగిలి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే వీటి గురించి దేశ ప్రజలు సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వర్చువల్‌గా కార్యకర్తలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ వారిని టార్గెట్ చేసిందన్నారు. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అనేక బీజేపీ మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో హింస అనేది రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. తమ మిషన్ ఇంకా కొనసాగుతోందని, ఉమ్మడి పౌరస్మృతితో పాటు వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి దేశంలో తీవ్ర చర్చ జరుగుతోందని, పాజిటివ్ కోణంలో ముందుకు వెళ్తున్నామన్నారు.

వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తారు. ఇక యూసీసీ కింద ఏ మతస్థులవారైనా పెళ్లి, దత్తత లాంటి ఇతర అంశాల్లో అందరికీ ఒకే విధంగా చట్టాన్ని రూపొందించనున్నారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని మోదీ అన్నారు. గతంలో పాజిటివ్ ఫలితాలు సాధించామని, భవిష్యత్తులోనూ పాజిటివ్ ఫలితాలు ఉంటాయన్నారు. బ్రిటీష్ కాలం నాటి వందల సంఖ్యలోని నల్ల చట్టాలను రద్దు చేశామని, ప్రజాస్వామ్య బద్ధంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని, జనల్‌క్యాటగిరీలో పేదల పిల్లలకు 10 శాతం కోటా, ట్రిపుల్ తలాక్, పౌరసత్వ సవర్ణ బిల్లు, అయోధ్యలో రామాలయం నిర్మాణం సంపూర్ణమయ్యాయి. బీజేపీ పార్టీ కార్యకర్తలు తమ స్వంత పార్టీని తల్లి తరహాలో చూసుకుంటారన్నారు. పార్టీ ఫౌండేషన్ డే అనేది రాజకీయ ఈవెంట్ కాదు అని, అది భావోద్వేగమైందన్నారు.

## విజయవాడలో అగ్ని ప్రమాదం.. కారు దగ్ధం

విజయవాడ, ఏప్రిల్ 06: నగరంలోని కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ సమీపంలో రహదారిపై కారులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై..కారులో ప్రయాణిస్తున్న వారికి తెలిపారు. వారు వెంటనే కారు ఆపి అందులో నుంచి దిగిపోయారు. ఆ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో కారు దగ్ధమైంది.

షార్ట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు చెలరేగినట్లు పోలీసులు భావిస్తున్నారు. రద్దీ ప్రాంతమైన కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వద్ద ఈ ఘటన చోటు చేసుకోవడంతో.. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేసి.. రహదారిపై నుంచి కారును పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## ఆదిలాబాద్‌లో రూ.695 కోట్లతో అభివృద్ధి పనులు..

ఆదిలాబాద్, ఏప్రిల్ 6: జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు రేవంత్ రెడ్డి. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు.



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్య మంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం.

సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా. 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు.

## బంజారా నాయకులతో కల్వకుంట్ల కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

హైదరాబాద్, ఏప్రిల్ 6: ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

## కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్‌ఏ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సియోస్ ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది.ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనంలో పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట్లో ఇరాన్‌కు ఏప్రిల్ 6ను డెడ్‌లైన్‌గా విధించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో నరకం కనిపిస్తుందని ఇష్టారీతిన తిడుతూ డెడ్‌లైన్‌కు ఒక రోజు ముందు ట్రంప్ ఓ పోస్టు పెట్టారు. ఈ తుది గడువును మరో 20 గంటల మేర పొడిగిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది.

## కవల చిన్నారుల హత్య కేసు.. మరో ముగ్గురు నిందితుల అరెస్ట్..

హైదరాబాద్, ఏప్రిల్ 6: కరీంనగర్ కవల చిన్నారుల హత్య కేసుకు సంబంధించి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. కరీంనగర్ రూరల్ పోలీసులు తాజాగా చిన్నారుల హత్యతో సంబంధం ఉన్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు శ్రీశైలంకు సహకరించిన అతడి తల్లిదండ్రులు, సోదరుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు చిన్నారులను బావిలో తోసేముందు వారికి గడ్డి మందు తాగించాడా లేదా అన్నది ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక తెలుస్తుందని పోలీసులు చెబుతున్నారు. ఆడపిల్లల పట్ల వివక్షపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీసులు, చిన్నారుల తల్లి తెలిపిన వివరాల మేరకు.. జూబ్లీ నగర్‌కు చెందిన కచ్చు శ్రీశైలం, మౌనిక భార్యాభర్తలు. నాలుగేళ్ల క్రితం ఈ దంపతులకు కవల ఆడపిల్లలు పుట్టారు. ఆడపిల్లలు పుట్టినప్పటినుంచి మౌనికకు వేధింపులు మొదలయ్యాయి. ఆడపిల్లలను ఎందుకు కన్నావంటూ భర్త శ్రీశైలంతో పాటు అత్తామామలు లావణ్య, అశోక్.. మరిది రాకేష్‌లు నరకం చూపించేవారు. అంతేకాదు.. కవల పిల్లలను కూడా శ్రీశైలం హింసించే వాడు. తండ్రి ఇంటికి వస్తే.. కవలలు భయంతో దాక్కునే వారు. ఆడపిల్లలు ఇష్టం లేని శ్రీశైలం తల్లిదండ్రుల సాయంతో వారిని చంపడానికి నిశ్చయించుకున్నాడు.

ఈ నెల 3వ తేదీన చిన్నారులను పొలం దగ్గరకు తీసుకెళ్లాడు. అక్కడ ఉన్న బావిలో ఇద్దరినీ తోసేశాడు. ఓ చిన్నారి నీట మునిగిపోయింది. మరో చిన్నారి ఈదుకుంటూ బయటకు రావడానికి ప్రయత్నించింది. ఇది గమనించిన శ్రీశైలం నీటిలోకి దూకాడు. చిన్నారిని అతి దారుణంగా నీటిలో ముంచి చంపేశాడు. చనిపోయిన కూతుర్ని రక్షిస్తున్నట్టుగా నాటకమాడాడు.

## దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది-అస్సాం ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం అస్సాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోదీ.. దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ పాటే పాడిందని ఆరోపించారు.

కాంగ్రెస్, పాకిస్థాన్ సంబంధం ఇప్పటిది కాదని, ఎప్పటి నుంచో సాగుతున్నదని, ఇది జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీలో పవన్ ఖేరా, గువాహటిలో గౌరవ్ గొగోయ్ రెండు వేర్వేరు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు తాము గుర్తించామని విమర్శించారు.

అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించిందని, ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదని, ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెప్పారని ప్రధాని తెలిపారు. ఆదివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో పాకిస్థాన్ జోక్యం స్పష్టంగా వెల్లడైందని అన్నారు.

ఇదిలావుంటే అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు మూడు దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దాంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు కేసు నమోదు చేయొచ్చని, ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేందుకే ఇలాంటి విమర్శలు చేశారని హిమాంత కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు.

## బీజేపీ పాలనలో దేశం సుభిక్షం

### – అర్బన్ మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6: నేటినిజం (ప్రతినిధి): :వేములవాడ అర్బన్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో సుభిక్షంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, చీర్లవంచ ఉప సర్పంచ్ మచ్చ శేఖర్, మండల ఉపాధ్యక్షులు ఎర్రుగోక్కుల రమేష్, తిప్పరవేని రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనె భాస్కర్, సీనియర్ నాయకులు తుమ్మల రాజవ్వ, అంజన్న యాదవ్, చల్ల నరసయ్య, పోచంపల్లి భాను, మండల కార్యదర్శి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

### -ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ బిజెపి.
### -బిజెపి పట్టణ అధ్యక్షుడు రా పెల్లి శ్రీధర్ శ్రీధర్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6: నేటినిజం ప్రతినిధి): బిజెపి అధ్యక్షుడు రా పెల్లి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ పార్టీ కార్యాలయంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు రా పెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదాన పునాదులపై అంత్యోదయ,ఏకాత్మ మానవత వాదం మూల సిద్ధాంతంగా క్రమశిక్షణ, అకుంఠితదీక్ష,అంకిత భావానికి ప్రతిరూపమై దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీగా బిజెపి అవతరించిందని అన్నారు. 1980 ఏప్రిల్ 6న పురుడుపోసుకున్న భారతీయ జనతా పార్టీ అంచలంచెలుగా ఎదిగిందని రెండు పార్లమెంట్ స్థానాలతో ప్రస్థానం ప్రారంభించిన పార్టీ ప్రస్తుతం మూడోసారి ముచ్చటగా అధికారంలోకి వచ్చి ప్రపంచానికే విశ్వ గురువుగా మారిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆర్థికంగా 11వ స్థానంలో ఉన్న మన దేశం మోడీ పరిపాలన దక్షత వల్లనే ఇప్పుడు నాలుగవ స్థానంలో ఉందన్నారు. మోడీ దౌత్య నీతి వల్లనే ప్రస్తుతం యుద్ధ సమయంలో కూడా భారతదేశానికి ఎగుమతులకు దిగుమతులకు ఎలాంటి ఆటంకం కలగడం లేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్తలైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ,డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా అటల్జీ అద్వానీజి, మురళీ మనోహర్ జోషి లాంటి నాయకుల ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ బద్ధంగా మోడీ పాలన కొనసాగిస్తూ భారతదేశ ప్రజలను సుభిక్షంగా సురక్షితంగా కాపాడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విన్నింటి హనుమాన్లు, బోనాల శివ, వివేక రెడ్డి, అన్నం నరసయ్య, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ అందించిన ఫలాలతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం

## (07 ఏప్రిల్ "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)

ఆరోగ్యమే ప్రగతికి సోపానం. ఆరోగ్యమే ఆనంద మహాభాగ్యం. శారీరక మానసిక ఉల్లాసానికి ఊతం సణపూర్ణ ఆరోగ్యమే. దీర్ఘాయువు, మహదానంద హేతువు కేవలం మన ఆరోగ్యం మాత్రమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ఏవి లేకపోయినా ఆరోగ్యం వరంగా పొందిన వారు మాత్రమే భాగ్యవంతులని, అన్నీ ఉండి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు నిరు పేదలుగానే పరిగణించాలి. కరోనా విపత్తు తర్వాత ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రాధాన్యత అవగతం అయ్యింది. నేటి అత్యాధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా హరిస్తూనే ఉన్నాయి, ఆసుపత్రుల గిరాకీలు పెరుగుతూనే ఉన్నాయి.

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2026 ఇతివృత్తం:

ప్రపంచ ఆరోగ్య సంస్థను ఏర్పాటు చేసిన శుభ సందర్భానికి గుర్తుగా 1950 నుంచి ప్రతి ఏట 07 ఏప్రిల్‌న విశ్వవ్యాప్తంగా "ప్రపంచ ఆరోగ్య దినం" లేదా "వరల్డ్ హెల్త్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2026ను "ఆరోగ్యం కోసం అందరం కలిసి : వైజ్ఞానిక శాస్త్రాన్ని తోడుగా చేసుకొని (టుగెదర్ విత్ హెల్త్ : స్టాండ్ విత్ సైన్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. నేటి మాతాశిశు ఆరోగ్యమే రేపటి సౌభాగ్య భవితకు పునాది అని ప్రచారం చేయడం తప్పనిసరి. మాతృ శిశు మరణాలను కట్టడి చేయడం, గర్భిణులకు పోషకాహారం అందించడం,నవజాత శిశువులను పూలలో పెట్టి కాపాడుకోవడం, మహిళాలోక ఆరోగ్యానికి ఊపిరులూదడం లాంటివి నిరంతరం విధిగా కొనసాగాలి. నేటి ఆధునిక యుగంలో సహితం సాలీనా 3 లక్షల గర్భిణి స్త్రీలు మరణించడం, 2 మిలియన్లకు పైగా శిశువులు తొలి మాసంలోనే ప్రాణాలు వదలడం, 2 మిలియన్స్ బిడ్డలు గర్భంలోనే ప్రాణాలోదలడం విచారకరం.

### సరళ జీవనశైలినా విధిగా పాటించడం:

వేకువజామున నిద్ర లేవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, సరళ ఆహారపు అలవాట్లను పాటించడం, తగు సమయం నిద్ర పోవడం, సమయపాలన పాటిస్తూ దినచర్యను అనుసరించడం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, రాత్రి 9 గంటలకు నిద్రించే అలవాటు చేసుకోవడం, పోషకాహారం పరిమితంగా తీసుకోవడం లాంటివి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని తెలుసుకొని అనుసరించే ప్రయత్నం చేద్దాం. ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన కల్పించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల వివరణలు, మానసిక ఆరోగ్య ప్రాధాన్యం, వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయడం, మాతాశిశు ఆరోగ్యం గూర్చి ప్రచారం చేయడం, ఆరోగ్యాన్ని మింగజూస్తున్న దురలవాట్ల పట్ల హెచ్చరికలు చేయడం లాంటివి ఈ రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యకర కుటుంబాలు, పౌర సమాజానికి పునాదులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ మాత్రమే అని తెలుసుకుంటూ, నేటి వైద్య ఆరోగ్య పెట్టుబడి రేపు వందల రెట్ల అభివృద్ధికి పునాదులుగా మారతాయని తెలుసుకుందాం.

సమోన్నత సంతోషం, కుటుంబ శ్రేయస్సు, శాంతియుత సమాజ నిర్మాణానికి ఆరోగ్యమే వరప్రసాదమని తెలుసుకుందాం. నేటి తల్లులు, రేపటి తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుమతిగా అందజేద్దాం.



-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అంతర్గత మార్పునకు ధ్యానమే నాంది: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:భారత్ మండపంలో సంపూర్ణ జీవనం, శాంతియుత ప్రపంచం కోసం ధ్యాన్యం అనే అంశంపై జరిగిన ధ్యాన గురువుల అంతర్జాతీయ సమావేశంలో ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగించారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్, బుద్ధ-సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

నిర్వాహకులు, వక్తలు, ధ్యాన గురువులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉపరాష్ట్రపతి అభినందించారు. సమగ్ర జీవనం, ప్రపంచ శాంతికి మార్గంగా ధ్యానాన్ని ప్రోత్సహించడంలో వారు చూపిస్తున్న అంకితభావాన్ని ప్రసంశించారు.

తమిళ రుషి తిరుమూలర్ బోధనలను శ్రీ సీపీ రాధాకృష్ణన్ గుర్తు చేసుకున్నారు. అజ్ఞానాన్ని పారదోలి, సత్యం, శాంతి దిశగా నడిపించేదిగా, అంతర్గత జ్ఞాన జ్యోతిని వెలిగించేదిగా ధ్యానాన్ని వర్ణించారు. మానవ శరీరాన్ని గుడిగా, ధ్యానాన్ని మనలోని దైవత్వాన్ని సాక్షాత్కరింపజేసుకొనే సాధనంగా తిరుమూలర్ అభివర్ణించారని చెప్పారు.

నేటి ప్రపంచంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, సంఘర్షణపైకి కనిపించేది మాత్రమే కాదనీ, అది వ్యక్తుల అంతరంగాల్లోనూ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిని, స్పష్టతను, సానుకూల దృక్పథాన్ని తీసుకురావడంలోనూ, ఇతరులు చెప్పేది వినడం, వారిని అర్థం చేసుకోవడంలోనూ ధ్యానం పరివర్తనాత్మక పాత్రను పోషిస్తుందని స్పష్టం చేశారు.

మానవుల్లో పరివర్తన తీసుకురావడంలోనే ధ్యానానికున్న పరివర్తనాత్మక శక్తి దాగి ఉందని ఉపరాష్ట్రపతి తెలిపారు. ఒత్తిడిని తగ్గించడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి, అతిగా ఆలోచించడం, అతిగా పనిచేయడం లాంటి సమస్యలను పరిష్కరించడానికి ధ్యానం తోడ్పడుతుందని వివరించారు.

అర్థవంతమైన జీవితాన్ని పణంగా పెట్టి భౌతికమైన విజయం కోసం పాకులాడవద్దని ఉపరాష్ట్రపతి సూచించారు. సంపద మనకు సౌఖ్యాన్ని ఇచ్చినప్పటికీ.. మన జీవితాన్ని తన ఆధీనంలోకి తీసుకొనేలా ఉండకూడదన్నారు. ధ్యానం ఆలోచనా శక్తిని మెరుగుపరుస్తుందని, వ్యక్తులు సమతౌల్య జీవితాన్ని కొనసాగించేలా చేస్తుందని స్పష్టం చేశారు. ఆధ్యాత్మికతను అన్వేషించే వారి కోసమే ధ్యానం అనే వాదనను ఆయన ఖండించారు. ఇది అందరి కోసం ఉద్దేశించిందనీ, సామాన్యులను సైతం అత్యున్నత చైతన్యం వైపు నడిపించగలదని వివరించారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను సాధించాలనే లక్ష్యాన్ని ప్రస్తావిస్తూ.. దీనికి ఆర్థికవృద్ధితో పాటుగా మానసిక ఆరోగ్యం కూడా అవసరమని తెలిపారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి అవసరమైన అంతర్గత ప్రశాంతత, మానసిక సమతౌల్యం, ఆలోచనల్లో స్పష్టతను పెంపొందింపజేయడంలో ధ్యానం కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు.

మాదక ద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టేందుకు సాగిస్తున్న తన సుదీర్ఘ పోరాటం గురించి ఉపరాష్ట్రపతి వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా 2004లో తాను చేపట్టిన పాదయాత్రను గుర్తు చేసుకున్నారు. యువతలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యసనం నుంచి బయటపడేసే శక్తిమంతమైన సాధనంగా ధ్యానంగా ఉపకరిస్తుందన్నారు. ఒత్తిడి, ఆందోళన, దిశ లేకపోవడం నుంచి బయటపడేందుకు తోడ్పడుతుందని తెలిపారు.

తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తిని ఉటంకిస్తూ.."ఎలాంటి విశ్లేషణ చేయకుండానే పరిశీలించగలగడమే అత్యుతన్న స్థాయి మేధాశక్తి'' అని ఉపరాష్ట్రపతి అన్నారు. ధ్యానం.. ఎలాంటి అభిప్రాయాలనూ వ్యక్తపరచకుండా ఆలోచనలను పరిశీలించుకొనేలా చేస్తుందని, వ్యక్తిగత పరివర్తనను ముందుకు తీసుకెళుతుందని చెప్పారు. ఇలాంటి మార్పు.. తెలివైన వ్యక్తులను, సామరస్యం నిండిన సమాజాలను, దయతో కూడిన నాయకత్వాన్ని, మానవతా సంస్థలను ప్రోత్సహిస్తుందని తెలియజేశారు.

మెరుగైన, ప్రశాంతమైన ఆలోచనలను పెంపొందించుకోవడం ద్వారానే మెరుగైన ప్రపంచం సాధ్యమవుతుందంటూ.. అంతర్గత పరివర్తన అవసరాన్ని ఉపరాష్ట్రపతి తెలియజేశారు. ఈ ప్రయాణానికి ఆరంభం ధ్యానమే అని చెప్పారు.

సీబీఐ, సీఆర్‌పీఎఫ్ మాజీ డైరెక్టర్ శ్రీ డీఆర్ కార్తికేయన్, రిషికేష్‌లోని పరమార్థ నికేతన్ ఆశ్రమం అధ్యక్షుడు, ఆధ్యాత్మిక గురువు స్వామి చిదానంద సరస్వతి, క్వాంటమ్ లైఫ్ విశ్వవిద్యాలయం ఛైర్మన్ డాక్టర్ న్యూటన్ కొండవేటి, బుద్ధ-సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ చంద్ర పులమరశెట్టి, పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ (హైదరాబాద్) ఛైర్మన్ శ్రీ విజయ్ భాస్కర రెడ్డి, ఇతర ధ్యాన గురువులు, విధాన రూపకర్తలు, పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.14 వేల కోట్లతో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్..

## -రాష్ట్ర మంత్రి డా. పి. నారాయణ

చిత్తూరు, ఏప్రిల్ 6: రాష్ట్రంలోని పుర, నగరపాలక సంఘాల పరిధిలో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటి సరఫరా కల్పించేందుకు రూ.14 వేల కోట్లతో విస్తృత స్థాయిలో పనులు కొనసాగుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ తెలిపారు. సోమ వారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులు సక్రమంగా జరుగుతున్నాయని ప్రశంసించారు. భవిష్యత్ అవసరాలు, ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా రోడ్ల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్నారు.

పుర, నగరపాలక సంస్థల్లో నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, పార్కులు వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి వివరించారు. అమృత్, యూఐడీఎఫ్ నిధులతో ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ అందించే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 123 పుర, నగరపాలక సంస్థల్లో మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) నిర్మించేందుకు రూ.39.21 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జనాభా ప్రాతిపదికన మురికినీటి కాలువల నిర్మాణానికి రూ.29 వేల కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి, మొదటగా అధిక మరియు మధ్యస్థ జనాభా ప్రాంతాల్లో రూ.9 వేల కోట్లతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా చిత్తూరు నగరంలో కాలువల నిర్మాణానికి రూ.82 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.

గత ప్రభుత్వంపై మంత్రి విమర్శలు గుప్పిస్తూ చెత్త పన్ను విధించి, డంపింగ్ యార్డుల్లో చెత్తను పేరుకుపోయేలా వదిలేసి వెళ్లారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 153 లక్షల టన్నుల లెగసి వ్యర్థాలను తొలగించే పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మే నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తిరుపతిలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం పూర్తికి చేరువలో ఉందని, అది అందుబాటులోకి వస్తే చిత్తూరు నగర వ్యర్థాలను అక్కడికి తరలించనున్నట్లు తెలిపారు.

టిడ్కో గృహాల పంపిణీపై మాట్లాడుతూ ఇప్పటికే కొంత మంది లబ్ధిదారులకు గృహాలు అందజేశామని, జూన్ నాటికి మరో 40 వేల గృహాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎల్ఈడి




దీపాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నగరపాలక సంస్థలు తమ ఆదాయాన్ని పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. టౌన్ ప్లానింగ్ అనుమతులను వేగవంతం చేసి భవన నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను ప్రోత్స హించాలన్నారు. ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఆదాయ వనరులను పెంచాలని సూచించారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చేయకుండా ట్యాక్స్ పరిధిలోకి రాని ఆస్తులను గుర్తించి వసూలు చేయాలని ఆదేశించారు.

సీడీఎంఏ సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యుఎల్బీల్లో సమస్యలను స్వయంగా గుర్తించి పరిష్కార మార్గాలు సూచించేందుకు మంత్రి పర్యటిస్తున్నారని తెలిపారు. ట్యాక్స్ పెంచకుండా గత ఏడాదితో పోల్చితే 20 శాతం అదనపు ఆదాయం సాధించామని చెప్పారు.

ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ అమృత్-2, యూఏడీఎఫ్ పథకాల ద్వారా కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, చిత్తూరులో ఎస్టీపీ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారి సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో నగరంలో రహదారుల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణానికి మార్కెట్ యార్డులో స్థలం గుర్తించినట్లు, త్వరలోనే అప్పగించనున్నట్లు తెలిపారు. అడవిపల్లి నుంచి నీటి సరఫరా పనులు మరో ఆరు నెలల్లో పూర్తవుతాయని తెలిపారు.

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ నగర అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని మంత్రి ద్వారా ముఖ్యమంత్రిని కోరారు. నగరపాలక సంస్థలో ఉద్యోగుల స్థాయిని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ బస్టాండ్ రోడ్డును మోడల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాలువల నిర్మాణం, వీధి దీపాలు, డ్రైనేజీ పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మినీ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

మంత్రి పర్యటన సందర్భంగా మురుకంబట్టు వద్ద ఘన స్వాగతం లభించింది. అనంతరం సంతపేట డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పూణేపల్లి వద్ద టిడ్కో గృహాలను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ నౌకా వాణిజ్య దినోత్సవం సందర్భంగా భారత నౌకా వాణిజ్య వారసత్వాన్ని గుర్తుచేసిన ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:జాతీయ నౌకా వాణిజ్య దినోత్సవం సందర్భంగా.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సుసంపన్నమైన భారత నౌకా వాణిజ్య వారసత్వాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ రంగంతో అనుబంధం ఉన్న ఎంతోమంది అమూల్యమైన సేవలందించారని కొనియాడారు.

నౌకా వాణిజ్య రంగంలో అంకితభావంతో కూడిన వారి కృషి వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, అనుసంధానాలు బలోపేతమయ్యాయని శ్రీ మోదీ అన్నారు.

దేశానికి సుసంపన్నమైన భవితను అందించడం లక్ష్యంగా.. నౌకా వాణిజ్య రంగంలోని అపారమైన సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి మరోసారి స్పష్టం చేశారు.

"భారత నౌకా వాణిజ్య రంగ వారసత్వాన్నీ, ఈ రంగంతో అనుబంధమున్న వారి అమూల్యమైన సేవలనూ.. ఈ జాతీయ నౌకా వాణిజ్య దినోత్సవం సందర్భంగా మనం స్మరించుకుంటున్నాం. వారి అంకితభావం మన ఆర్థిక వ్యవస్థను, వాణిజ్యాన్ని, అనుసంధానాన్ని బలోపేతం చేశాయి.

సుసంపన్నమైన భవిష్యత్తే లక్ష్యంగా.. మన నౌకా వాణిజ్య రంగానికి ఉన్న అపారమైన సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకునే చర్యలను కొనసాగిస్తాం."

# అమ్మఒడి ఆశ్రమంలో వృద్ధులకు బట్టల పంపిణీ



చిత్తూరు, ఏప్రిల్ 6:చిత్తూరులోని అమ్మ ఒడి అనాధాశ్రమంలో వృద్ధులైన అవ్వలు, తాతలకు బట్టల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం నిర్వహించారు. ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న సుమారు 70 మంది వృద్ధులకు చీరలు, టవల్స్‌ను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో అమ్మ ఒడి ట్రస్ట్ చైర్మన్ పద్మనాభ నాయుడు పాల్గొని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ కమిటీ సభ్యులు వెంకటరమణ, రెడ్డప్ప, జైచంద్ర, చిట్టిబాబు, శంకర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, పవన్ కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమంలోని వృద్ధులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 'సెయిల్' తయారీ స్వదేశీ ప్రత్యేక ఉక్కుతో రూపొందిన 'ఐఎన్ఎస్ తారాగిరి'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:భారత నావికాదళానికి ఈ నెల 3వ తేదీన అప్పగించిన నీలగిరి తరగతి (ప్రాజెక్ట్-17ఎ)లో 4వ స్టెల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్ఎస్ తారాగిరి' యుద్ధనౌక తయారీలో ఉక్కు మంత్రిత్వశాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ మహారత్న సంస్థ 'స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్' (సెయిల్) కీలక పాత్ర పోషించింది. ఈ అత్యాధునిక యుద్ధనౌక తయారీ కోసం సుమారు 4,000 టన్నుల ప్రత్యేక శ్రేణి ఉక్కు పలకలను 'మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీ ఎస్ఎల్)కు 'సెయిల్' సరఫరా చేసింది. బొకారో, భిలాయ్, రౌర్కెలా నగరాల్లోని తన సమీకృత కర్మాగారాలలో 'సెయిల్' ఈ ఉక్కును ఉత్పత్తి చేసింది. ఈ కంపెనీ అధునాతన లోహ సంగ్రహణ సామర్థ్యం, సుస్థిర నాణ్యత ప్రమాణాలకు ఇదొక నిదర్శనం.

భారత రక్షణరంగ దేశీయీకరణ కృషిలో 'సెయిల్' కీలక భూమిక వహిస్తోంది. అలాగే ప్రభుత్వ చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'స్వయంసమృద్ధ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాల విజయానికి తనవంతు మద్దతు నిస్తోంది. ఇంతకుముందు స్వదేశీ విమాన వాహక యుద్ధనౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్' సహా ప్రస్తుత 'ప్రాజెక్ట్-17ఎ'లోని తొలి 3 యుద్ధ నౌకలు "ఐఎన్ఎస్ నీలగిరి, హిమగిరి, ఉదయగిరి'' సహా అనేక కీలక నావికాదళ వేదికల నిర్మాణానికి ప్రత్యేక ఉక్కును 'సెయిల్' సరఫరా చేసింది.

# మారిటైమ్ అమృత్ కాల్ విజన్-2047 దిశగా భారత వాణిజ్య పురోగతిని వేగిరం చేస్తున్న ఓడరేవులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:భారత నౌకాయాన రంగంలో ప్రతిష్ఠాత్మక విజయం నమోదైంది. ఓడరేవులు, నౌకాయాన, జలమార్గాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రధాన ఓడరేవుల నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరంలో 915.17 మిలియన్ టన్నుల (ఎంటీ) సరకు రవాణా జరగటంతో, 904 మిలియన్ టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాయి. గతేడాదితో పోల్చితే 7.06 శాతం వృద్ధి నమోదైంది. ఇది ఈ రంగం సాధించిన బలమైన పురోగతి, మెరుగైన సామర్థ్యం, నిరంతర వృద్ధి పథాన్ని స్పష్టం చేస్తోంది. మారిటైమ్ అమృత్ కాల్ విజన్-2047లో భాగంగా ఓడరేవుల వద్ద మౌలిక సదుపాయాలను ఆధునీకరించటానికి, రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరచటానికి, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నౌకాయాన కేంద్రంగా భారత్ స్థానాన్ని బలోపేతం చేయటానికి భారత ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యూహాత్మక పెట్టుబడుల ప్రభావాన్ని ఈ కీలక ఘట్టం తెలియజేస్తోంది.

కేంద్ర ఓడరేవులు, నౌకాయాన, జలమార్గాల మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ.. "ప్రధాన ఓడరేవుల నుంచి 915 మిలియన్ టన్నులకుపైగా సరకు రవాణాతో రికార్డు నెలకొల్పటం.. భారతదేశ నౌకా వాణిజ్య రంగాన్ని బలోపేతం చేయటంలో ప్రభుత్వానికున్న నిబద్ధతను తెలియజేస్తుంది. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా భారత ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేలా ప్రపంచస్థాయిలో ఓడరేవుల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం. పనితీరులో సామర్థ్యాన్ని మెరుగుపరుస్తున్నాం. నిరంతర రవాణా సదుపాయాన్ని కల్పిస్తున్నాం. మారిటైమ్ అమృత్ కాల్ విజన్-2047 లక్ష్యంతో ప్రపంచ నౌకాయాన శక్తి కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే మా సంకల్పాన్ని ఈ విజయం మరింత బలోపేతం చేస్తోంది" అని అన్నారు.

ప్రధాన ఓడరేవులు నిలకడైన వృద్ధి కనబరుస్తూ.. దీన్‌దయాల్ పోర్టు అథారిటీ 160.11 మిలియన్ టన్నుల (ఎంటీ) సరకు రవాణాతో అగ్రస్థానంలో నిలవగా, పరదీప్ పోర్టు అథారిటీ 156.45 ఎంటీతో రెండో స్థానం, జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు అథారిటీ (జేఎన్‌పీఏ) 102.01 ఎంటీతో మూడో స్థానంలో ఉన్నాయి. వీటితో పాటు విశాఖపట్నం, ముంబయి, చెన్నై, న్యూ మంగళూరు పోర్టు అథారిటీలు కూడా అద్భుతమైన పనితీరుని కనబరిచి మొత్తం సరకు రవాణాలో కీలక పాత్ర పోషించాయి. వృద్ధి రేటు ప్రకారం.. మోర్ముగావ్ పోర్టు అథారిటీ అత్యధికంగా 15.91 శాతం వృద్ధిని నమోదు చేయగా, కోల్‌కతా డాక్ సిస్టమ్ 14.28 శాతం, జేఎన్‌పీఏ 10.74 శాతం వృద్ధిని కనబరిచాయి.

నౌకాశ్రయాల సామర్థ్యం పెంపుదల, మౌలిక సదుపాయాల ఆధునీకరణ, బహుముఖ అనుసంధానతను బలపరచటం, అంతర్గత ప్రాంతాలతో అనుసంధానత వల్ల సరకు రవాణాలో స్థిరమైన వృద్ధి నమోదైంది. డిజిటల్, స్మార్ట్ పోర్టు విధానాలతో బొగ్గు, ముడి చమురు, కంటైనర్లు, ఎరువులు, పీఓఎల్ వంటి కీలక ఉత్పత్తుల నిర్వహణ పెరగటం, ఓడలు తిరిగి వెళ్లే సమయం తగ్గటం, సులభతర వాణిజ్యం మెరుగుపడటం వంటివి ఈ వృద్ధికి ప్రధాన కారణాలు. ఓడరేవుల ఆధారిత అభివృద్ధి, రవాణా సమగ్రత, స్థిరత్వంపై దృష్టి సారిస్తూ.. నౌకా వాణిజ్య వ్యూహాన్ని కేంద్ర ఓడరేవులు, నౌకాయాన, జలమార్గాల మంత్రిత్వ శాఖ ముందుకు తీసుకెళ్తోంది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో నమోదైన రికార్డు.. పెరుగుతున్న వాణిజ్య విశ్వాసాన్ని, కార్యకలాపాల సామర్థ్యాన్ని, సామర్థ్య వినియోగాన్ని మెరుగుపరిచేందుకు చేపట్టిన విధానపరమైన చర్యల ప్రభావాన్ని ప్రతిబింబిస్తోంది. విధానపరమైన సుస్థిర మద్దతు, మౌలిక సదుపాయాల పెట్టుబడులతో మరిన్ని లక్ష్యాలను అధిగమించేందుకు భారత్‌లోని ప్రధాన ఓడరేవులు సిద్ధంగా ఉన్నాయి. ఇవి దేశ ఆర్థిక వృద్ధికి, అంతర్జాతీయ వాణిజ్య నాయకత్వానికి గణనీయమైన సహకారాన్ని అందిస్తాయి.

# “పరిపాలనా సామర్థ్య నిర్మాణం” కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), పీఎంవో, అణుశక్తి, అంతరిక్షం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు “శాస్త్రవేత్తలు, విద్యావేత్తల కోసం పరిపాలనా సామర్థ్య నిర్మాణం” అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిషన్ కర్మయోగి పరిధిలో విద్యావేత్తల్లో పరిపాలనా నైపుణ్యాలను, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశిస్తూ చేపట్టిన తొలి కార్యక్రమమిది.

9“సాధనా సప్తాహ్” ప్రత్యేక సెషన్లో ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు, విద్యావేత్తల్లో పరిపాలనాపరమైన అంశాల్లో నిర్మాణాత్మక శిక్షణ లేకపోవడం వల్ల నాయకత్వ బాధ్యతలు చేపట్టినప్పుడు ఈ అంతరం దీర్ఘకాలంగా కొనసాగుతోందన్నారు. శాస్త్రీయ, విద్యా రంగాలకు చెందిన నిపుణులకు పరిపాలనా ప్రక్రియల్లో అనుభవం లేనప్పటికీ తరచూ సంస్థాగత బాధ్యతలను చేపట్టాల్సి వస్తోందని మంత్రి అన్నారు ఈ సమస్యను క్రమ పద్ధతిలో పరిష్కరించేందుకే ఈ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.

శాస్త్రీయ రంగ నిపుణులతో చర్చించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని తయారు చేశామని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. ఈ తరహా వ్యవస్థీకృతమైన అభ్యాసం.. సొంతంగా నేర్చుకుంటూ సమయాన్ని వృథా చేసే, క్రమరహితంగా ఉండే విధానంపై ఆధార పడే అవసరాన్ని తగ్గిస్తుందన్నారు. సాంకేతిక సాధనాలు, మానవ నిర్ణయం మధ్య సమతౌల్యాన్ని కొనసాగిస్తూనే.. కృత్రిమ మేధతో సహా నూతన సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా, వాటిని స్వీకరించేలా ఈ కార్యక్రమం ఉండాలని సూచించారు.

నిర్దేశిత పరిపాలనా కార్యక్రమాల కోసం నిర్మాణాత్మక విధానాలను అభివృద్ధి చేయడంతో సహా సామర్థ్య నిర్మాణ కమిషన్ (సీబీసీ)కు కొత్త దిశానిర్దేశాలను మంత్రి అందించారు. అధికారుల్లో విధానపరమైన అవగాహనను పెంపొందించేలా పార్లమెంటరీ ప్రశ్నలకు సమాధానమివ్వడంపై ప్రత్యేకమైన కోర్సును రూపొందించాలని సూచించారు. అదనపు శిక్షణా భారం లేకుండా కొత్తగా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ప్రభుత్వ ఉద్యోగులు, సహాయక కార్యదర్శులకు పరిపాలనా వ్యవస్థలను పరిచయం చేసేందుకు స్వల్ప తరహా అవగాహనా కార్యక్రమాన్ని కూడా తయారు చేయాలన్నారు.

అన్ని విభాగాల్లోని అధికారులు త్వరగా నేర్చుకొనేలా నియమాల ఆధారిత పనితీరు నుంచి బాధ్యతల ఆధారిత విధానం దిశగా సామర్థ్య నిర్మాణం ఉండాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అవరోధాల యుగం ముగిసిపోయింది కాబట్టి, పరిపాలనలో సంప్రదాయ విధానాలతో పాటుగా ప్రైవేటు రంగంలో అనుసరించే విధానాలను ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ ఆలోచనను సామర్థ్య నిర్మాణ కమిషన్ ఛైర్‌పర్సన్ ఎస్ రాధా చౌహాన్ ప్రతిబింబిస్తూ... సాంకేతిక పరిజ్ఞానాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సంస్థలను అనుకూలమైనవిగా, మానవతా దృక్పథంతో కూడిన వాటిగా మార్చేందుకు తదుపరి దశ మిషన్ కర్మయోగి దృష్టి సారిస్తుందన్నారు. కృత్రిమ మేధ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో దానిని పరిపాలనలో ఏకీకరించడమనేది ఇకపై ఐచ్ఛికం కాదని ఆమె అన్నారు. అదే సమయంలో ప్రజా సేవల పంపిణీ మానవతా దృక్పథంతో నిండి, పౌర కేంద్రక విధానంలో ఉండాలని తెలిపారు. పరిమాణంపై మాత్రమే దృష్టి సారించకుండా వివిధ స్థాయుల్లో పనిచేసే ప్రభుత్వ సిబ్బందికి శిక్షణను అందించడంతో పాటు.. ఉన్నతి లాంటి వేదికల ద్వారా సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయడంతో సహా నాణ్యతను, సామర్థ్య నిర్మాణ ప్రయత్నాల విస్తృతిని మెరుగుపరచాల్సిన అవసరాన్ని ఛైర్ పర్సన్ వివరించారు.

సంస్థాగత సామర్థ్య నిర్మాణ వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా మెరుగుపరిచిన ఉన్నతి పోర్టల్‌ను, కర్మయోగి కర్తవ్య కార్యక్రమ జాతీయ స్థాయి ప్రణాళికను ఆవిష్కరించడంతో సహా పలు అనుబంధ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. సామర్థ్య నిర్మాణంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రోత్సహించేలా సామర్థ్య నిర్మాణ కమిషన్, అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం పరిశోధన, సమాచార సంస్థ (ఆర్ఐఎస్) మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంపై మంత్రి సమక్షంలో సంతకాలు చేశారు. విధాన చర్చలు, ఉత్తమ పద్ధతులను ఇచ్చిపుచ్చుకోవడం, అంశాల వారీగా శిక్షణ కార్యక్రమాల ద్వారా నిర్మాణాత్మక భాగస్వామ్యాన్ని ఈ ఒప్పందం సాధ్యం చేస్తుంది. దీనిలో పరిపాలనలో కృత్రిమ మేధ, డిజిటల్ పరివర్తన, ప్రభుత్వ రంగంలో ఆవిష్కరణ, ప్రజలకు మేలు చేకూర్చేదిగా సామర్థ్య నిర్మాణాన్ని మార్చడం తదితర విభాగాల్లో ఈ ఒప్పందం దృష్టి సారిస్తుంది.

విజ్ఞాన భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశ్రీ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగ కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరండికర్, బయోటెక్నాలజీ విభాగ కార్యదర్శి డాక్టర్ రాజేష్ ఎస్ గోఖలే, భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం రవిచంద్రన్, సామర్థ్య నిర్మాణ కమిషన్ (పరిపాలన) సభ్యులు అల్కా మిట్టల్ పాల్గొన్నారు.నిరంతర అభ్యాసం, సాంకేతిక స్వీకరణ, పౌర కేంద్రక పరిపాలన విధానానికి తగినట్టుగా భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా ప్రభుత్వ సేవలను రూపొందించడంపై మిషన్ కర్మయోగిలో నిర్దేశిత అయిదేళ్ల కాల వ్యవధిలోగా చేపట్టే సంస్కరణలు దృష్టి సారిస్తాయని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. ముఖ్యంగా సేవల పంపిణీ, సంస్థాగత పనితీరులో మెరుగైన పరిపాలనాపరమైన ఫలితాలను సాధించేలా సామర్థ్య నిర్మాణం ఉండాలని, గణించదగిన పరిపాలనా ప్రభావాన్ని సాధించే దిశగా సాధించిన మార్పును ఈ శిక్షణ ప్రతిబింబించాలన్నారు.

# సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు..

**–గవర్నర్ అబ్దుల్ నజీర్..**

**–జేఎన్టీయూలో అట్టహాసంగా 15వ స్నాతకోత్సవం..**

అమరావతి, ఏప్రిల్ 6: సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి ముందుకు తీసుకెళ్లగల బలమైన సామర్థ్యం రాష్ట్రానికి ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్




పేర్కొన్నారు. సోమవారం అనంతపురం జేఎన్టీయూ 15వ స్నాతకోత్సవానికి గవర్నర్ ఛాన్సలర్ హోదాలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టెస్సి థామస్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. 31 మంది విద్యార్థులకు 45 బంగారు పతకాలు, 70 మంది విద్యార్థులకు పిహెచ్డి పట్టాలు, 2025 లో బీటెక్, ఎంటెక్, ఎంఫార్మసీ చేసిన 40,782 మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా పరోక్షంగా పట్టాలు అందించారు.

ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ అత్యున్నతమైన విద్య అంటే కేవలం మనకు సమాచారాన్ని అందించేదే కాదు మన జీవితాన్ని సమస్త సృష్టిలో సామరస్యంగా ఉండేలా తీర్చిదిద్దేదని రవీంద్రనాథ్ ఠాగూర్ పలికిన మాటలు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ విస్తృతమైన, సంలితమైన ఉన్నత విద్యాభివృద్ధి చేస్తోందని, మహిళల భాగస్వామ్యాన్ని పెంచి జాతీయ సగటు కంటే అధికంగా 36.5 శాతం స్థూల నమోదు నిష్పత్తి, 10.93 స్థూల సూచిక తో స్థిరమైన పురోగతిని ప్రతిబింబి స్తోందన్నారు. జాతీయ విద్యా విధానం 2020 అమలులో భారతదేశం ఉన్నత విద్య, పరివర్తనాత్మక మార్పుకు నాంది పలికిందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఉన్నాయన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విస్తరణ మౌలిక సదుపాయాల ఆధునికరణ సమగ్ర ఆర్థిక పునర్జీవనం దిశగా ముందుకు సాగుతోందని, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్, హార్డ్వేర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆహార శుద్ధి వంటి రంగాలలో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తూ మెరుగైన రహదారి నెట్వర్క్ అభివృద్ధి, అంతర్గత జలమార్గాలు పోర్టుల ఆధారత అభివృద్ధి, విమానాశ్రయాల విస్తరణ వంటి వాటికి పరిశ్రమ వాణిజ్యం కోసం ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు.

విద్యార్థులకు క్రమబద్ధమైన ఇంటర్న్షిప్, అవకాశాలను కల్పించడానికి, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సుల ద్వారా పరిశ్రమకు సంబంధించిన కోర్సులను అందించడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని, ఐఐటి మద్రాస్ ఫ్యాకల్టీ డైరెక్టర్ లతో సహా వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సహకారం ద్వారా విద్యార్థుల పారిశ్రామిక వాతావరణం భద్రత ప్రమాణాలు నియంత్రణ చట్టాలు నిత్య సమయు కార్యాచరణ పద్ధతులపై విలువైన అవగాహన పొందుతారన్నారు.

మీ జ్ఞానం మీకు మాత్రమే కాకుండా యావత్తు సమాజానికి ఉపయోగపడేలా మీరు జీవితంలో ముందుకు సాగాలని నిజాయితీ పట్టుదల కరుణ అనే విలువలతో నడవాలని పేర్కొన్నారు. నిరంతరం నేర్చుకుంటూ నూతన ఆవిష్కరణలు చేస్తూ మీరు చేపట్టే అన్ని పనుల్లోనూ శ్రేష్టత కోసం కృషి చేయాలన్నారు. మీకు జ్ఞానం సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని మీ విజయాలు మీరు చదువుతున్న విద్యాసంస్థకు గర్వకారణం కావాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తి, జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణయ్య, ఓఎస్డి ప్రొఫెసర్ దేవన్న, పాలకమండలి సభ్యులు, డైరెక్టర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**–జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

అమరావతి, ఏప్రిల్ 6: ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా, మండల స్థాయిలోనే పరిష్కరించగలిగిన వాటిని ఖచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ వీఎం థామస్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, డీఆర్ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సురేష్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారం నాణ్యతతో పాటు వేగవంతంగా ఉండాలని స్పష్టం చేశారు.

గడువు ముగిసేలోగా ప్రతి అర్జీపై చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అర్జీలు అధికంగా వస్తున్న నేపథ్యంలో, ఆయా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు స్వచ్ఛజలమే లక్ష్యం

**CSR కింద 4 వాటర్ ప్యూరిఫైర్ల ప్రారంభం**

**కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**

అమరావతి, ఏప్రిల్ 6: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల కింద ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అందజేసిన నాలుగు వాటర్ ప్యూరిఫైర్లను ఆయన ప్రారంభించారు.

కదిరి ప్రాంతంలోని మూడు బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, ఒక ఎస్సీ హాస్టల్ కోసం సుమారు రూ .50 వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్లను APGB బ్యాంకు అందజేసింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వసతి గృహాల్లో నాణ్యమైన తాగునీటి సదుపాయం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు వివిధ బ్యాంకుల CSR సహకారంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాలకు మొత్తం 14 వాటర్ ప్యూరిఫైర్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

జిల్లాలోని అన్ని వసతి గృహాలకు అవసర మైన మౌలిక వసతులను CSR నిధుల ద్వారా కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, బ్యాంకర్లు ఇదే విధంగా సహకారం అందించాలని ఆయన కోరారు.

# ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ కోసం డిజిటల్ పద్ధతులను ఉపయోగించాలని ప్రజలకు సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా కీలక రంగాల నిరంతర పనితీరు, సంసిద్ధతను నిర్ధారించడంలో కేంద్ర ప్రభుత్వం చురుగ్గా నిమగ్నమై ఉంది. ఇంధన సరఫరా, సముద్రయాన కార్యకలాపాలు, ఆ ప్రాంతంలోని భారతీయులకు అందుతున్న సహాయం వంటి అంశాల్లో చేపడుతున్న చర్యలకు సంబంధించిన సమాచారం.

హోర్ముజ్ జలసంధి పరిసర ప్రాంతాలతో సహా మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్పీజీ సరఫరా అంతరాయం లేకుండా సాఫీగా జరిగేలా చూసేందుకు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటోంది. మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం:

పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ లభ్యతను నిర్ధారించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. పెట్రోల్, డీజిల్ విషయంలో ప్రజలు భయాందోళనతో కొనుగోళ్లు చేయొద్దని, అవసరం లేకుండా ఎల్పీజీ బుకింగ్‌లు చేయొద్దని సూచించారు.

వదంతుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సరైన సమాచారం కోసం అధికారిక సమాచారంపై మాత్రమే ఆధారపడాలని సూచించారు.

ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్‌కు డిజిటల్ పద్ధతులను ఉపయోగించాలని.. అవసరమైతే తప్ప ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్దకు వెళ్లొద్దని కోరారు.

సాధ్యమైన చోటల్లా పీఎన్జీ, ఇండక్షన్, ఎలక్ట్రిక్ కుక్‌టాప్‌ల వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగించాల్సిందిగా ప్రజలను ప్రోత్సహిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరూ రోజువారీగా ఇంధనాన్ని ఆదా చేసేందుకు అవసరమైన ప్రయత్నాలు చేయాలని కోరారు.

ప్రభుత్వ సంసిద్ధత, సరఫరా నిర్వహణ చర్యలు

యుద్ధ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఆసుపత్రులు, విద్యా సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గృహావసరాల ఎల్పీజీ, పీఎన్జీ సరఫరాకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతనిచ్చింది.

చమురు శుద్ధి కేంద్రాల నుంచి ఉత్పత్తిని పెంచడం.. పట్టణ ప్రాంతాల్లో బుకింగ్ వ్యవధిని 21 నుంచి 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వరకు పెంచడం.. సరఫరా కోసం ప్రాధాన్యత కలిగిన రంగాలను గుర్తించడం వంటి సరఫరా, డిమాండ్‌కు సంబంధించిన అనేక హేతుబద్ధీకరణ చర్యలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది.

ఎల్పీజీ డిమాండ్ తగ్గించేందుకు కిరోసిన్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను అందుబాటులోకి తెచ్చారు.

చిన్న, మధ్యతరహా, ఇతర వినియోగదారులకు బొగ్గును పంపిణీ చేయడం కోసం రాష్ట్రాలకు అధిక మొత్తంలో బొగ్గును కేటాయించాలని బొగ్గు మంత్రిత్వ శాఖ ఇప్పటికే కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది.

గృహావసరాల, వాణిజ్య వినియోగదారులందరికీ కొత్త పీఎన్జీ కనెక్షన్లు పొందటాన్ని సులభతరం చేయాలని రాష్ట్రాలకు సూచించారు.ఇంధన సరఫరా పరిస్థితిని సమీక్షించేందుకు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ (ఎంఓపీఎన్జీ) కార్యదర్శి ఇటీవల అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అదనపు ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలతో (ఆహారం – పౌర సరఫరాల శాఖ) ఒక సమావేశాన్ని నిర్వహించారు. తగినంత ఇంధన లభ్యతను నిర్ధారించడానికి తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. గృహ, నిత్యావసరాల కోసం ఎల్పీజీ పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రాలను ఆదేశించారు. అక్రమ నిల్వలు, దారి మళ్లించడం, తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా కఠినమైన నిఘా ఉంచాలని సూచించారు. వలస కార్మికులకు అందుతున్న ఎఫ్‌టీఎల్ ఎల్పీజీ సరఫరాపై వస్తున్న నివేదికలపై రాష్ట్రాలు స్పందించాయి. వలసదారులకు సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని, పరిస్థితి స్థిరంగా ఉందని అవి స్పష్టం చేశాయి. స్థానిక అవసరాలకు అనుగుణంగా చమురు మార్కెటింగ్ కంపెనీలతో కలిసి 5 కిలోల ఎఫ్‌టీఎల్ ఎల్పీజీ సిలిండర్ల లక్షిత పంపిణీని నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని కార్యదర్శి రాష్ట్రాలకు తెలిపారు.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సంస్థాగత యంత్రాంగాలతో సమన్వయ ప్రయత్నాలు

నిత్యావసరాల చట్టం– 1955, ఎల్పీజీ నియంత్రణ ఉత్తర్వు– 2000 ప్రకారం అక్రమ నిల్వలు, నల్లబజారు క్రయవిక్రయాలపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ వంటి నిత్యావసరాల సరఫరా పరిస్థితిని పర్యవేక్షించడం, నియంత్రించడంలో రాష్ట్ర– కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ప్రాథమిక పాత్ర పోషించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు లేఖలు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా ఇదే విషయాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు తెలియజేసింది.

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, అదనపు ప్రధాన కార్యదర్శులు లేదా ప్రిన్సిపల్ సెక్రటరీలు లేదా పౌర సరఫరాల శాఖ కార్యదర్శులకు ఈ కింది చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు:

రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రతిరోజూ మీడియా సమావేశాలు నిర్వహించడం ద్వారా వ్యవస్థాగతమైన సమాచారాన్ని అందించాలి. క్రమం తప్పకుండా ప్రజా సూచనలను జారీ చేయాలి.

అత్యవసర సహాయం, సమాచారం కోసం ప్రత్యేక కంట్రోల్ రూంలు లేదా హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.

సామాజిక మాధ్యమాల్లో వ్యాపించే నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాన్ని చురుగ్గా పర్యవేక్షించి తిప్పికొట్టాలి.

జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిరోజూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను ఉద్ధృతం చేయాలి. ఓఎంసీలతో సమన్వయం చేసుకుంటూ ఆకస్మిక తనిఖీలు, దాడులను కొనసాగించాలి.

సంబంధిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో వాణిజ్య ఎల్పీజీ కేటాయింపు ఉత్తర్వులను జారీ చేయాలి.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అదనంగా కేటాయించిన కిరోసిన్ (ఎస్‌కేఓ– సుపీరియర్ కిరోసిన్ ఆయిల్) పంపిణీకి సంబంధించి కేటాయింపు ఉత్తర్వులను జారీ చేయాలి.

సీజీడీ నెట్‌వర్క్ విస్తరణను వేగవంతం చేయాలి. ఇందులో భాగంగా ఆర్ఓడబ్ల్యూ (రైట్ ఆఫ్ వే)/ఆర్ఓయూ (రైట్ ఆఫ్ యూజ్) అనుమతులు, 24 గంటలు పనులు చేసేందుకు సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలి.పీఎన్జీ వినియోగం, ఇతర ప్రత్యామ్నాయ ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించాలి. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖతో (ఎంఓపీ ఎన్‌జీ) నిరంతరం సమన్వయం చేసుకోవడానికి సీనియర్ నోడల్ అధికారులను నియమించాలి.అక్రమ నిల్వలు, నల్లబజారు క్రయవిక్రయాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కంట్రోల్ రూంలతో పాటు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేశాయి.తప్పుడు సమాచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడానికి తగినంత ఎల్పీజీ అందుబాటులో ఉందనే విషయాన్ని ప్రజలకు భరోసాగా తెలియజేయడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి 27, 2026 ఏప్రిల్ 2 తేదీలలో అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసింది. ముందస్తు, క్రమబద్ధమైన ప్రజా సంబంధాలను బలోపేతం చేయాలని ఇందులో కోరింది. సీనియర్ అధికారుల స్థాయిలో ప్రతిరోజూ మీడియా సమావేశాలు నిర్వహించాలని సూచించింది. సామాజిక మాధ్యమాలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఖచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని కోరింది.

ప్రస్తుతం 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు క్రమం తప్పకుండా మీడియా సమావేశాలను నిర్వహిస్తున్నాయి.

ఎల్పీజీ అక్రమ నిల్వలు, నల్లబజారు క్రయవిక్రయాలను అరికట్టడానికి అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో దాడులు కొనసాగుతున్నాయి. మార్చి నెల నుంచి ఇప్పటివరకు రాష్ట్ర– కేంద్రపాలిత ప్రాంతాల బృందాలు, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో 50,000 కంటే ఎక్కువ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ నిల్వలు లేదా నల్లబజారు క్రయవిక్రయాల వంటి వాటిని నిరోధించడానికి ఆకస్మిక తనిఖీల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థల అధికారులను ఆదేశించారు.

ఇప్పటివరకు నిబంధనలు ఉల్లంఘించిన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లకు ప్రభుత్వ రంగ చమురు సంస్థలు 1,400 కంటే ఎక్కువ షోకాజ్ నోటీసులు జారీ చేశాయి. అంతేకాకుండా ఇప్పటివరకు 36 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల లైసెన్సులను సస్పెండ్ చేశారు.

డిస్ట్రిబ్యూటర్ల స్థాయిలో గ్యాస్ పక్కదారి పట్టకుండా నిరోధించడానికి డెలివరీ అథెంటికేషన్ కోడ్ (డీఏసీ) ఆధారిత డెలివరీలను పెంచారు. 2026 ఫిబ్రవరిలో 53 శాతంగా ఉన్న ఈ డెలివరీలు నిన్నటి నాటికి 90 శాతానికి చేరుకున్నాయి.

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 2026 ఏప్రిల్ 1 నాటి ఉత్తర్వుల ప్రకారం.. దేశంలోని పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లతో సహా చమురు శుద్ధి కంపెనీలు సీహెచ్‌టీ (సెంటర్ ఫర్ హై టెక్నాలజీ) నిర్ణయించిన నిర్దిష్ట పరిమాణం, చమురు శుద్ధి వనరుల ఆధారంగా ఔషధ విభాగం, ఆహారం– ప్రజా పంపిణీ విభాగం, రసాయనాలు– పెట్రో కెమికల్ విభాగం మొదలైన కీలక రంగాలకు కనీస పరిమాణంలో సీ3, సీ4 స్ట్రీమ్‌లను అందుబాటులో ఉంచడానికి అనుమతించారు.

సంక్షోభానికి పూర్వం ఉన్న స్థాయిలో 70 శాతం మేర మొత్తం వాణిజ్య కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 10 శాతం సంస్కరణల ఆధారిత కేటాయింపులు కలిసి ఉన్నాయి.

ఈ సిలిండర్లు సమీపంలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి. వీటిని ఏదైనా చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయొచ్చు. దీని కోసం ఎటువంటి చిరునామా ధ్రువీకరణ పత్రం అవసరం లేదు.

రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ సంస్థలతో సంప్రదించి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో వాణిజ్య ఎల్పీజీ విక్రయాల ప్రణాళికను ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ సంస్థలకు చెందిన కార్యనిర్వాహక డైరెక్టర్లతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఖరారు చేస్తుంది.

పనిచేస్తున్న యూరియా ప్లాంట్లకు సరఫరా ఇప్పుడు వాటి గత 6 నెలల సగటు వినియోగంలో సుమారు 70–75 శాతం వద్ద స్థిరంగా ఉంది. అందుబాటులో ఉన్న నిల్వలు, షెడ్యూల్ చేసిన ఎల్ఎన్జీ కార్గో రాకను పరిగణనలోకి తీసుకుంటే... 06.04.2026 నుంచి అమలులోకి వచ్చేలా ఎరువుల ప్లాంట్‌లకు అందుబాటులో ఉండే మొత్తం గ్యాస్ సరఫరాను గత ఆరు నెలల సగటు వినియోగంలో సుమారు 90 శాతానికి పెంచుతున్నారు. 06.04.2026 నుంచి అమలులోకి వచ్చేలా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే సరఫరాలు సహా ఇతర పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు గ్యాస్ సరఫరాను మరో 10 శాతం వరకు పెంచుతున్నారు.

వాణిజ్య ఎల్పీజీ లభ్యతకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించడం కోసం తమ భౌగోళిక ప్రాంతాలన్నింటిలో రెస్టారెంట్లు, హోటళ్లు, క్యాంటీన్ల వంటి వాణిజ్య సంస్థలకు పీఎన్జీ కనెక్షన్లకు ప్రాధాన్యమివ్వాలని సీజీడీ సంస్థలకు భారత ప్రభుత్వం సూచించింది.

ఐజీఎల్, ఎంజీఎల్, గెయిల్ గ్యాస్, బీపీసీఎల్ వంటి సీజీడీ కంపెనీలు గృహ, వాణిజ్య పీఎన్జీ కనెక్షన్లు తీసుకునే వారికి ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి.

సీజీడీ నెట్‌వర్క్ విస్తరణకు అవసరమైన దరఖాస్తుల ఆమోదాన్ని వేగవంతం చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలను, కేంద్ర మంత్రిత్వ శాఖలను భారత ప్రభుత్వం కోరింది.

భారత ప్రభుత్వం 18.03.2026 తేదీ నాటి లేఖ ద్వారా ఎల్పీజీ నుంచి పీఎన్జీకి దీర్ఘకాలిక పరివర్తనలో సహాయపడే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీ కోటాలో అదనంగా 10 శాతం కేటాయింపును ప్రతిపాదించింది. పీఎన్జీ విస్తరణ సంస్కరణ చర్యల కింద 12 రాష్ట్రాలు అదనపు వాణిజ్య ఎల్పీజీ కేటాయింపును పొందుతున్నాయి. ఒక కేంద్ర పాలిత ప్రాంత దరఖాస్తు పరిశీలనలో ఉంది.

సమీపంలో పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, అంగన్‌వాడీ కిచెన్‌లు మొదలైనవాటిని 5 రోజుల్లోగా పీఎన్జీతో అనుసంధానించడానికి అన్ని సీజీడీ సంస్థలు పూర్తిస్థాయి ప్రయత్నాలు చేయాలని తేదీ 23.03.2026 నాటి తన ఉత్తర్వుల ద్వారా పీఎన్జీఆర్‌బీ ఆదేశించింది.

సీజీడీ మౌలిక సదుపాయాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్య ప్రాతిపదికన ప్రాసెస్ చేసేందుకు, “తగ్గించిన కాలపరిమితులతో సీజీడీ మౌలిక సదుపాయాల కోసం వేగవంతమైన ఆమోద విధాన ప్రణాళిక”ను 3 నెలల పాటు ఒక ప్రత్యేక చర్యగా అమలు చేస్తున్నట్లు రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ 24.03.2026 తేదీ నాటి లేఖ ద్వారా తెలిపింది.

భారత ప్రభుత్వం, 24.03.2026 తేదీ నాటి గెజిట్ ద్వారా, నిత్యావసర వస్తువుల చట్టం–1955 కింద సహజ వాయువు, పెట్రోలియం ఉత్పత్తుల పంపిణీ (పైప్‌లైన్‌లు, ఇతర సౌకర్యాల ఏర్పాటు, నిర్మాణం, నిర్వహణ, విస్తరణ ద్వారా) ఉత్తర్వులు–2026ను జారీ చేసింది. ఈ ఉత్తర్వులు దేశవ్యాప్తంగా పైప్‌లైన్‌లను వేయడానికి, విస్తరించడానికి ఒక క్రమబద్ధమైన, కాలపరిమితితో కూడిన విధానాన్ని అందిస్తాయి. ఇది అనుమతులు, భూమి లభ్యతలో జాప్యాలను పరిష్కరించి, నివాస ప్రాంతాలు సహా సహజ వాయువు మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధికి వీలు కల్పిస్తుంది. ఇది పీఎన్జీ నెట్‌వర్క్ వృద్ధిని వేగవంతం చేస్తుందని, మూరుమూల ప్రాంతాల కనెక్టివిటీని మెరుగు పరుస్తుందని, పరిశుద్ధ ఇంధనాలకు మారడానికి మద్దతునిస్తుందని, తద్వారా ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు భారత గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుందని భావిస్తున్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ 27.03.2026 తేదీ నాటి లేఖ ద్వారా అన్ని నివాస ప్రాంతాలు, యూనిట్ లైన్ల రక్షణలో పీఎన్జీ మౌలిక సదుపాయాల ఏర్పాటును వేగవంతం చేయడం లక్ష్యంగా 30 జూన్ 2026 వరకు అమలులో ఉండే ఒక స్వల్పకాలిక విధాన సవరణను జారీ చేసింది.

డీ–పీఎన్జీ కనెక్షన్‌లను వేగవంతం చేయాలని సీజీడీ సంస్థలను పీఎన్జీఆర్‌బీ ఆదేశించింది. పీఎన్జీ విస్తరణలో వేగాన్ని కొనసాగించడానికి జాతీయ పీఎన్జీ డ్రైవ్ 2.0 (01.01.2026 నుంచి 31.03.2026 వరకు)ను తాజాగా 30.06.2026 వరకు పొడిగించారు. 2026 మార్చి నెల నుంచి సుమారు 3.6 లక్షల పీఎన్జీ కనెక్షన్‌ల గ్యాసిఫికేషన్ పూర్తయింది. కొత్త కనెక్షన్‌ల కోసం 3.9 లక్షలకు పైగా వినియోగదారులు నమోదు చేసుకున్నారు.

# ఫార్మా ఎగుమతుల వృద్ధికి ప్రభుత్వ పూర్తి మద్దతు

## ఉంటుందని భరోసానిచ్చిన వాణిజ్య శాఖ కార్యదర్శి




న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: దేశంలో ఫార్మా రంగాన్ని బలో పేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన కార్యక్రమం భారత ఫార్మా రాజధాని, అంతర్జాతీయ జీవ సాంకేతికత కేంద్రం అయిన హైదరాబాద్‌లో నేడు ఒక ఉన్నత స్థాయి 'చింతన్ శివిర్' నిర్వ హించారు. భారత ఫార్మాస్యూ టికల్స్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఫార్మెక్సిల్) సహకారం తో ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ ఏర్పాటు చేసింది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆవిష్క రించిన దార్శనికత నేపథ్యంలో ఈ 'చింతన్ శివిర్' ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరిం చుకు ంది. ఇందులో ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆవిష్కరణలు, స్వయం సమృద్ధి ఆవశ్యకతను ప్రము ఖంగా ప్రస్తావించిన ప్రధాని.. ''పరిశోధకులు, పారిశ్రామి కవేత్తలు కొత్త మందులు, వైద్య సాంకేతికతలపై పేటెంట్లను పొందాలి. తద్వారా భారత్ సొంత ఆరోగ్య సంరక్షణ అవసరా లను తీర్చుకోవడమే కాకుండా వైద్య రంగంలో స్వయం సమృద్ధి, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రం గా మారుతుంది. శాస్త్ర సాంకే తికత, మానవ సంక్షేమంలో ప్రప ంచానికి నాయకత్వం వహించ గల దేశ సామర్థ్యాన్ని ఇది నిరూ పిస్తుంది" అని వ్యాఖ్యానించారు.

ప్రారంభ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ కార్యదర్శి ఐఏఎస్ అధికారి శ్రీ రాజేష్ అగర్వాల్ అధ్యక్షత వహించారు. ఫార్మెక్సిల్ ఛైర్మన్, ఫార్మాస్యూటికల్స్ శాఖ సంయుక్త కార్యదర్శి సహా ఇతర ఉ న్నతాధికారులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. వాణిజ్య శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. భారత ఫార్మా పరిశ్రమ సాధిస్తున్న బలమైన వృద్ధిని ప్రధానంగా ప్రస్తావించారు. ప్రపంచ జనాభాలో దాదాపు 18?19 శాతం వాటా కలిగిన మన దేశం స్వయంగా పెద్ద మార్కెట్ అని.. పెరుగుతున్న ఆదా యాలతో ఆరోగ్య సంరక్షణకు డిమాండ్‌ను పెంచే ఒక భారీ మా ర్కెట్ అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఈ పరిశ్రమలో దాదాపు 50 శాతం వాటా ఎగుమతుల నుండే వస్తోందని ఆయన.. స్థాయి, ధరల పోటీతత్వం, జెనరిక్ మందులలో ప్రపంచ నాయ కత్వం కారణంగా భారత్ 'ప్రపం చపు ఫార్మసీ'గా అవతరించిందని ఆయన వివరించారు. అనిశ్చితి పెరగటంతో పాటు భౌగోళిక రాజకీయ అస్థిరత కలిగిన ప్రపంచంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు. దేశీయ ఫార్మా అవసరాలలో 80?90 శాతం (లేదా అంతకంటే ఎక్కువ) స్వదేశీ ఉత్పత్తి ద్వారానే తీర్చుకోవాలని.. ఏపీఐలు, బల్క్ డ్రగ్స్, ఇంటర్మీ డియట్లలో కీలకమైన వాటి విష యంలో దిగుమతులపై ఆధారప డటాన్ని తగ్గించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. భారత్ సుమారు 200 దేశాలకు ఎగుమతులు చేస్తున్నప్పటికీ మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేయడం ద్వారా ఎగుమతుల సరఫరా గొలుసును సురక్షితం చేసుకోవ డానికి, విస్తరించడానికి ఇంకా గొప్ప అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు.

నాణ్యమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఔషధాలకు భారత్ ప్రప ంచ కేంద్రంగా వ్యూహాత్మక పున ర్నిర్మాణం చేయవలసిన అవస రాన్ని భారతదేశాన్ని ప్రముఖంగా చెప్పారు. ఆరోగ్య సంరక్షణలో 'నాణ్యత' అనేది ఎప్పటికీ నిర్ణయా త్మక అంశంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జా తీయ నమ్మకాన్ని పెంపొ ందించ డానికి నాణ్యత విషయంలో ఒక బలమైన వ్యవస్థను తయారు చేయాలని.. అదే సమయంలో బయోలాజిక్స్, బయోసిమిలర్స్ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలకు అనుగుణ ంగా మారాలని ఆయన పిలుపు నిచ్చారు. పరిశ్రమను పరిమాణం ఆధారిత స్థాయి నుంచి విలువ ఆధారిత స్థాయికి మార్చాల్సిన అవసరాన్ని తెలియజేసిన ఆయన.. జెనరిక్స్‌లో కొనసాగుతున్న బలానికి తోడుగా కొత్త పేటెంట్ల అభివృద్ధిలో భాగస్వామ్యం వహిం చడం, ఆవిష్కరణలపై మరింత దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. భౌగోళిక రాజకీయపరంగా విచ్ఛిన్న పరిస్థితులు ఉన్న నేటి ప్రపంచంలో దిగుమతుల తుల సరఫరా గొలుసులను సురక్షిత ంగా ఉంచే అంశానికి ఉన్న ప్రాముఖ్యతను ఆయన ప్రధాన ంగా చెప్పారు. ఇటువంటి బహిరంగ, సహకార చర్చలు ఈ రంగం నుంచే క్రియాశీల పరి ష్కారాలను రూపొంది ంచగల వని ఆయన అభిప్రాయపడ్డారు. విలువ, నాణ్యత, దృఢత్వం కలిగిన సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి పరిశ్రమ తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వ నిబద్ధతను ఆయన పునరుద్ఘా టించారు. ఈ సమావేశంలో ఎగుమతిదారులతో ముఖా ముఖిగా మాట్లాడిన ఆయన.. వారి ప్రశ్నలు, ఆందోళనలకు సమాధానం ఇచ్చారు.

హైదరాబాద్‌లో జరిగిన ఈ చింతన్ శివిర్.. ఆరోగ్య సంర క్షణలో ఆవిష్కరణలు, స్వయం సమృద్ధి కోసం ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపును నిజం చేసే దిశగా ఒక కీలక కార్యక్రమంగా ఉంది. ఇది 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన 'బయో ఫార్మా శక్తి' పథకానికి అనుగు ణంగా ఉంది. బయోలాజిక్స్, బయోసిమిలర్స్ కోసం భారత దేశపు పూర్తి వ్యవస్థ (ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టమ్) బలోపేతం చేయడానికి.. దేశాన్ని ప్రపంచ బయోఫార్మా కేంద్రంగా నిలబెట్ట డానికి ఐదేళ్ల కాలానికి రూ. 10,000 కోట్ల వ్యయంతో ఈ జాతీయస్థాయి కార్యక్రమాన్ని రూపొందించారు. ఇది ఫార్మా రంగంతో పాటు అందులోని అన్ని భాగస్వామ్య పక్షాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బలమైన, నిరంతర మద్దతును పునరుద్ఘాటిస్తోంది. పరిమాణం పరంగా ఔషధాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశంగా.. విలువ పరంగా 14వ స్థానంలో ఉంది.

ప్రత్యేకంగా నిర్వహించిన సీఈఓ ముఖాముఖి సమావేశం.. మార్కెట్ అవకాశాలను ఉ పయోగించుకోవటం, నియం త్రణ- నిబంధనల అమలు, ఎగుమతుల వృద్ధికి సంబంధి ంచిన కీలక అంశాలపై వాణిజ్య కార్యదర్శి, ప్రభుత్వ ఉన్నతాధికా రులతో నేరుగా చర్చించే అవకాశాన్ని పరిశ్రమ రంగ ప్రముఖులకు కల్పించింది. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను సమీక్షించడానికి, భారత్‌తో పాటు ప్రపం చవ్యాప్త ంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడ టానికి నిరంతర సరఫరా మార్గా లను నిర్వహించే చర్యల గురించి చర్చించడానికి కూడా ఈ చింతన్ శివిర్ భాగస్వామ్య పక్షాలకు ఒక వేదికగా నిలిచింది. ఇందులో ప్రపంచ నియంత్రణల సమన్వ యం, విదేశీ వాణిజ్య విధానం, డిజిటల్ వాణిజ్య సౌలభ్యం, ఫార్మా రంగానికి సంబంధించిన నిర్వహణ సామర్థ్యం- స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి కృత్రిమ మేధ అన్వయం వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. 2026 సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న 12వ అంతర్జా తీయ ఫార్మా, హెల్త్‌కేర్ ఎగ్జిబిషన్ ఐపెక్స్-2026ని కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.

హైదరాబాద్‌లో జరిగిన ఈ చింతన్ శివిర్ చర్చలు.. కేంద్ర ప్రభుత్వ పూర్తి మద్దతుతో ఎగుమతుల పోటీతత్వాన్ని పెంపొందించడం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగు పరచడం, 'ప్రపంచపు ఫార్మసీ'గా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో కూడిన విధానపరమైన చర్యలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

# భూగర్భ జలాలు పెంపొందించుకోవాలి

**-నేరడి బ్యారేజీ పూర్తి అయితే జిల్లా సస్యశ్యామలం**
**-నీటి భద్రత పనులు వంద రోజుల్లో పూర్తి కావాలి**
**-రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

శ్రీకాకుళం, ఏప్రిల్ 6: భూ గర్భ జలాలు పెంపొం దించుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్న తరాలవారికి కూడా అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు . నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత వంద రోజుల కార్యక్రమానికి ఆయన సంతబొ మ్మాలి మండలం నౌపడా వద్ద శంఖు స్థాపన చేశారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మా ట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసు కొన్న నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యతని తెలిపారు.

నీరు లేకపోతే మానవాళి మనుగడకు ముప్పని, మానవాళి జీవనానికి నీరు అత్యంత ముఖ్య మని వివరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి సామాజిక బాధ్యత పైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వర్షం పడినపుడు ఆ నీరు బయటకు వెళ్లకుండా నిలపితే భూ గర్భ జలాలు పెరుగుతా యన్నారు. గతంలో నీరు చెట్టు కార్యక్రమాలు చేపట్టామని, దాని వలన వర్షం నీరు భూమిలో ఇంకి భూ గర్భ జలాలు పెరుగే వన్నా రు. ప్రభుత్వం మారిన తరువాత వాటిని పూర్తిగా వదిలేశారన్నారు. బాగు చేయాల్సిన చెరువులను 15 రోజుల్లో నీటి సంఘాలు పరిశీలించి గుర్తించాలన్నారు.

గుర్తించిన వాటికి సంబం ధించిన ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలన్నారు. వంద రోజుల్లో పనులు పూర్తి చేసి ఖరీఫ్ నాటికి అందుబాటులో నీరుండాలని చెప్పారు. పనులు పూర్తి చేయ కముందు 6 మీటర్లు దూరంలో ఉన్న నీరు వర్షాకాలంలో 3



మీటర్ల లోతులో నీరు ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో 5700 గ్రామాల్లో నీరు ఎక్కడా రావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో 60 వేల నీటి సంఘాలు ఉన్నాయని, వీరికి రాష్ట్ర ముఖ్యమంత్రి అందజే సిన బాధ్యతలు నెరవేర్చాలన్నారు. ఫారం పాండ్స్ అప్పటి ప్రభుత్వం తవ్వగా, ప్రభుత్వం మారిన తరువాత ఫారం పాండ్స్ కనుమ రుయ్యాయని, వాటిని గుర్తిం చాలన్నారు.

నీరు చాలా ప్రాముఖ్య మైన దని, ఖరీఫ్ నాటికి నీటి సమస్య ఉండకూడదని, ప్రతీ ఎకరాకు నీరు ఉండాలని స్పష్టం చేశారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తే పరిశ్రమలకు నీరు అందించా లన్నారు. వంశధార ఆర్ఎంసి, ఎల్ఎంసి ద్వారా రెండు పంటల కు నీరు అందించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వంలో వంశధార పనులు చేపట్టామని ప్రభుత్వం మారిన తరువాత పనులు ఆగిపోయాయన్నారు. ఆర్ఎంసీ, ఎల్ఎంసీ నిర్మించాలంటే కొన్ని గ్రామాలు ఖాళీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేరడి బ్యారేజీ నిర్మిస్తే పక్క రాష్ట్రం, మన రాష్ట్రంలో కొన్ని గ్రామాలు ముంపుకు గురవుతాయని, వీటి సర్వేకు కేంద్ర ప్రభుత్వం ఒక ఏజన్సీకి అప్పగించిందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టు పట్టి నేరడి బ్యారేజీకి ఒక మంచి లాయర్ ని ఏర్పాటు చేయడ మైనదని, ఆ లాయర్ రాష్ట్రం నుండి వాదనలు వినిపించినట్లు చెప్పారు. కేంద్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కో ఆర్డినేట్ చేసినట్లు వివరించారు. నేరడి బ్యారేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి నచ్చినట్లు తెలి పారు . నేరడి బ్యారేజీ పూర్తయితే మన ఇష్టం వచ్చిన పంటలు పండించుకోవచ్చన్నారు. నేరడి బ్యారేజీ నిర్మిస్తే లిఫ్ట్ ఇరిగేషన్ తీసివేయాలన్నారు. నేరడి బ్యారేజీ పూర్తి అయితే జిల్లా సస్యశ్యా మల ం అవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో చేసిన పనులు ఏ రాష్ట్రం లోనూ జరగలేదన్నారు. ఇది ప్ర జా ప్రభుత్వమని కొనియా డారు.

టెక్కలి నియోజకంలో తాగు నీటికి 630 కోట్ల రూపాయిలు మంజూరు చేసినట్లు చెప్పారు. తాను మంత్రి అయిన తర్వాత ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు . ఈ ప్రాంతంలో తాగునీటికి రెండు కోట్లు మంజూరు చేసినట్లు తెలి పారు. వంశధార నీరు ఆర్ అండ్ ఆర్ కాలానికి అందజేస్తా మన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీకి భవనాలు నిర్మించే వరకు రేకులు అందించాలని కాంట్రాక్టర్ కు తెలియజేస్తే రేకులు అందజేసినట్లు వివరించారు . రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశయం మేరకు 3 అడు గుల లోతులో నీరు ఉండాలనే ఆశయం నెరవేరాలన్నారు. నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత పనులు ఒక యజ్ఞంలా పనిచేసి వంద రోజుల్లో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రాంతంలో 3 చెరువులు ఉన్నాయని, అవి బాగుచేసేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, నౌపడ ఆర్ అండ్ ఆర్ కాలనీలో వర్షా కాలం ముందు ఈ పనులు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. 90 రోజుల్లో పూర్తి కావాలని, వివిజి రాంజీ నాలుగు దశల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని చెప్పారు. ఇక్కడ అటవీ శాఖ, మైక్రో ఇరిగేషన్, ఉద్యానవన శాఖ, తదితర శాఖల అధికారులు ఉంటారన్నారు. ట్రంచ్ లు, తది తరమైనవి కట్టడంజరు గుతుందని చెప్పారు. ఈ పనులు ప్రారం భించి సత్వరవే ప్రారంభిం చాలన్నారు.

రాష్ట్రంలో విజయనగరం జిల్లా తర్వాత శ్రీకాకుళం జిల్లాలో 6700 మైనర్ ఇరిగేషన్ ట్యాంకు లు ఉన్నట్లు తెలిపారు . భూ గర్భ జలాలు పెంపొందించాలని, జిల్లాలో 30 మండలాల్లో కొన్ని మండలాల్లో నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. నేరడి బ్యారేజీ పూర్తి అయితే జిల్లాలో భూ గర్భ జలాలు పెరుగుతాయన్నారు. 90 రోజుల్లో పనులు పూర్తి అయితే ఖరీఫ్ నాటికి నీరు అందిం చేందుకు అవకాశం ఉంటుం దన్నారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, ఎపిఈపీ డిసియల్ ఎస్ఈ కృష్ణమూర్తి, ఆర్డీఓ కృష్ణమూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ శేఖర్, డ్వామా లవరాజు, నియోజకవర్గానికి సంబంధించి నీటి సంఘాల అధ్యక్షులు, నీటి సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన ఆహారంతోనే మెరుగైన సమాజం సాకారం

**-ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం**
**-ప్రై-వేటు స్కూళ్ళు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు అభివృద్ధి**
**-భోజనం, యూనిఫాం, తరగతులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**
**-మచిలీపట్నంలోని జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, ఏప్రిల్ 6:నా ణ్యమైన భోజనం అందించడం ద్వారా మాత్రమే ఆరోగ్యవ ంత మైన సమాజం సాకారమవు తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం చిన్నాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల నుండి అభిప్రాయాలు సేకరించారు. వారితో కలిసి భోజనం చేశారు. స్కూల్లో సదు పాయాలు, తరగతుల బోధనల గురించి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మాట్లా డుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ను దేశానికి ఆదర్శంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉ ప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారు కృషి చేస్తున్నారు. ప్రైవేటు పాఠశా లలకు ధీటుగా ప్రభుత్వ పాఠశ ాళల్లో ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు రోజుకొక మెనూతో భోజనం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు కూడా సంతోష ంగా భోజనం చేయడం అత్యంత ఆనందంగా ఉంది.

పేద విద్యార్థులు భోజనం లేక విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ గారు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రా రంభించారు. ఇప్పుడు ఏకంగా ఈ స్థాయికి చేరుకోవడం సంతోషకరం. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించాం. మధ్యాహ్న బోజనం కోసం ఏటా ఏకంగా రూ.2 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. విద్యార్థులు కడుపు నిండా తిని ఆరోగ్యంగా ఉ ండాలన్నదే మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం.

పిల్లలకు ఎన్సీఈఆర్టీ విద్యా విదానంలో సిలబస్ రూపొందిం చడం నుండి, అర్థమయ్యే రీతిలో బోధన ఉండేలా ఉపాధ్యా యులకు ప్రత్యేక శిక్షణ కూడా ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయుల కొరత లేకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 16 వేల మందిని నియమించాం. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తు న్నాం. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాం.

నాలెడ్జి కలిగిన సమాజాన్ని రూపొందించేలా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకొచ్చాం. ప్రతి విద్యార్థి ఉ ద్యోగ, ఉపాధి రంగంలో మెరుగైన అవకాశాలు దక్కిం చుకునేలా మార్పు చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఉ ద్దేశ్యపూర్వకంగా విద్యార్థుల్ని ఫెయిల్ చేసి ఇబ్బందులు పెట్టారు. ఎయిడెడ్ స్కూల్స్ ను దెబ్బతీశారు. స్కూల్స్ మెర్జింగ్ పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారు. కానీ నేడు ప్రభు త్వం ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించే లక్ష్యంతో నిత్యం పని చేస్తోంది.

ఈ రోజు దేశ విదేశాల్లో ఇంత మంది తెలుగు వారు స్థిరపడి, ఐటీ రంగాన్ని శాసిస్తు న్నారంటే.. గతంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న చర్యల ఫలితమే. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డేటా సెంటర్ల ద్వారా అవకాశాలను అందిపుచ్చుకునేలా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నాం. విద్యా ర్థులు భవిష్యత్తును నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా సన్నద్ధం కావాలని సూచించారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

సంగారెడ్డి, ఏప్రిల్ 06 (నేటి నిజం (ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వ యంతో వేగవంత ంగా పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరే ట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై నమ్మకం తో ప్రజావాణి కార్యక్రమా నికి వస్తున్నారని, అందువల్ల ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.



ఈ రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 అర్జీలు అందినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,ఇతర సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్, రత్లాం డివిజన్‌లో రూ.398.36 కోట్లతో ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్‌వర్క్ ప్రాజెక్టుకు భారత రైల్వే ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:పశ్చిమ రైల్వే పరిధిలోని అహ్మదాబాద్, రత్లాం డివిజన్లలో కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు రూ. 398.36 కోట్ల అంచనా వ్యయంతో 4లీ48 ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఓఎఫ్‌సీ)ను ప్రతిష్ఠాత్మక ంగా ఏర్పాటు చేయటానికి భారత రైల్వే కీలక ప్రాజెక్టును ఆమోదించింది.

"భారతీయ రైల్వేలోని మిగిలిన అన్ని మార్గాల్లో లాంగ్ టర్మ్ ఎవల్యూషన్ (ఎల్‌టీఈ) కమ్యూని కేషన్ వ్యవస్థతో కవచ్ ఏర్పాటు (అంబ్రెల్లా వర్క్ 2024-25)" ద్వారా చేపట్టిన ఈ పనుల కోసం వర్క్స్ ప్రోగ్రామ్ 2024-25 (పీహెచ్-33) ద్వారా మొత్తం రూ. 27,693 కోట్ల నిధుల మంజూరుకు అనుమతి లభించింది. పశ్చిమ రైల్వే పరిధిలో పనుల కోసం రూ. 2,800 కోట్లతో ప్రత్యేక ఉపవిభాగాన్ని ఆమోదించగా.. ఈ ప్రాజెక్టు ఆ నిధులతోనే కొనసాగుతోంది.

పశ్చిమ రైల్వే పరిధిలో ఆమోదించిన పనుల్లో భాగంగా మొత్తం 1929 రూట్ కిలోమీటర్ల (ఆర్‌కేఎం) మేర 2లీ48 ఫైబర్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఓఎఫ్‌సీ) వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

కమ్యూనికేషన్ వ్యవస్థలో చేసే ఈ భారీ మార్పులు రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని, విశ్వాసాన్ని, పనితీరుని మెరుగుపరుస్తాయి. ఇది కవచ్ వంటి ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థలకు తోడ్పడటమే కాక, వ్యవస్థ అంతటా సమాచారాన్ని వేగంగా, అంతరాయం లేకుండా పంపేందుకు సహకరిస్తుంది.

భారతీయ రైల్వేల ఆధునికీకరణ, భద్రత పెంపుదల, డిజిటల్ పరివర్తన దిశగా ఈ కార్యక్రమం మరో ముందడుగు. ఇది రైల్వే కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచటమే కాక, ప్రయాణికులు, సరకు రవాణాకు మెరుగైన సేవలను అందిస్తుంది.

# ఈ 7 నుండి ఎంజీయూ డిగ్రీ పరీక్షలు

నల్గొండ, ఏప్రిల్ 6:నల్ల గొండలోని మహాత్మాగాంధీ యూ నివర్సిటీ పరిధిలో ఈ నెల 7 నుండి డిగ్రీ వివిధ సెమిస్టర్ రె గ్యూలర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు సీఓఈ డా. జి.ఉపేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉ దయం 10 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు 2, 4, 8వ సెమిస్టర్ రెగ్యూలర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు జరుగు తాయన్నారు.

అదే విధంగా మ ధ్యాహ్నం 2 గంటల నుండి సా యంత్రం 5 గంటల వరకు 1. 3, 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు జరుగుతాయని వెల్లడిం చారు. వీరి కోసం ఉమ్మడి జిల్లా లో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా నల్లగొండ జిల్లాలో 11, సూర్యాపేటలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో 3 పరీక్ష కేం ద్రాలు ఉన్నట్లు తెలిపారు. అన్ని సెమిస్టర్లకు కలిపి 20,211 మం ది విద్యార్థులు హాజరు కానున్న ట్లు వెల్లడించారు. వీరిలో 2వ సెమిస్టర్‌కు 8,500 మంది. 4వ సెమిస్టర్‌కు 8,110, 3వ సెమి స్టర్‌కు 5,801 మంది విద్యార్థు లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

# నిషేధిత జాబితాలో ఇండ్లు.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

నల్గొండ, ఏప్రిల్ 6: బీబీనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలో సర్వే నంబర్లు 467, 468, 462లో ఉన్న గృహాలను నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చడాన్ని వెంటనే రద్దు చేసి వాటిని జాబితా నుండి తొలగించాలని బీఆర్ఎస్‌వీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్ డిమాండ్ చేశారు. సోమవారం రాఘవపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కి నగేశ్ మాట్లాడుతూ.. రాఘవపురం గ్రామంలో మొత్తం 47 నివాస గృహాలను 22-ఏ కింద క్రయవిక్రయాలు జరగకుండా నిషేధ జాబితాలో చేర్చారని తెలిపారు.

దాదాపు 70 సంవత్సరాల క్రితం స్థలాలను కొనుగోలు చేసి లక్షల రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మించుకున్నప్పటికీ, అకస్మాత్తుగా వాటిని ప్రభుత్వ స్థలాలుగా ప్రకటించి క్రయవిక్రయాలు చేయకుండా నిషేధించడం తీవ్ర అన్యాయమన్నారు. దీంతో ఆ గృహాలకు ఎలాంటి విలువ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయకుండా ప్రజలు తీవ్ర నష్ట పోతున్నారని తెలిపారు. వెంటనే ఆ గృహాలను నిషేధిత జాబితా నుండి తొలగించి క్రయవిక్రయ హక్కులు కల్పించి పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బందారు రాఘవేందర్ గౌడ్, వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బియ్య పాండు గౌడ్, గుంటిమీది విజయ పాల్గొన్నారు.

# ఆహార స్టార్టప్‌లే లక్ష్యంగా.. మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థలో(ఎస్ఎఫ్‌టీఆర్ఐ) బయోనెస్ట్‌ను ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థలో (సీఎఫ్‌టీఆర్ఐ) బిరాక్ బయోనెస్ట్ ఇంక్యుబేషన్ కేంద్రాన్ని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకుర సంస్థలు రూపొందించిన సాంకేతికతలు, ఉత్పత్తుల ప్రదర్శనను ఆయన సమీక్షించారు. ప్రయోగశాల పరిశోధనను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చడంలో ఈ సంస్థ ఇంక్యుబేషన్ వ్యవస్థ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేకమైన ఇంక్యుబేషన్ సూట్లు, ఉమ్మడి మౌలిక సదుపాయాలతో రూపొందించిన ఈ బయోనెస్ట్ కేంద్రం.. ఆహార రంగ అంకుర సంస్థలను ప్రోత్సహిస్తుంది. ఇది ఆహార బయోప్రాసెసింగ్, బయోటెక్నాలజీ రంగాలలో అధునాతన పరిశోధనలు, భారీ స్థాయి ఉత్పత్తి సామర్థ్య ధ్రువీకరణ, నియంత్రణ సదుపాయాలను అందించడం ద్వారా శాస్త్రీయ ఆలోచనలను మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న పరిష్కారాలుగా మార్చడానికి వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.

మార్చి 2026 నాటికి, ఈ బయోనెస్ట్ కేంద్రం 26 అంకుర సంస్థలకు మద్దతునిచ్చింది. ఇందులో భౌతిక, హైబ్రిడ్ ఇంక్యుబేట్‌లతోపాటు గ్రాడ్యుయేట్ అయిన వెంచర్లు ఉన్నాయి. ఇప్పటికే పలు సంస్థలు తమ ఉత్పత్తులను వాణిజ్యీకరించడంలో విజయం సాధించాయి. ఇక్కడ శిక్షణ పొందుతున్న కంపెనీలు ఉమ్మడిగా 12 పేటెంట్లను దాఖలు చేశాయి. అనేక పరిశోధన పత్రాలను సమర్పించాయి. ఇది మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాగుతున్న ఆవిష్కరణల వేగాన్ని ప్రతిబింబిస్తోంది.

ఈ అంకుర సంస్థలు న్యూట్రాస్యూటికల్స్, ప్రిసిషన్ ఫెర్మెంటేషన్, ప్రోబయోటిక్స్, పోస్ట్‌బయోటిక్స్, క్రిస్పర్ ఆధారిత సాంకేతికతలు, బొటానికల్స్ వంటి అత్యాధునిక రంగాలలో పనిచేస్తున్నాయి. ఇది ఆహార, బయోటెక్నాలజీ రంగాలలో అధిక విలువ కలిగిన, శాస్త్ర సాంకేతిక ఆధారిత విభాగాల వైపు మారుతున్న ధోరణిని సూచిస్తోంది.

పారిశ్రామికవేత్తలు, ఇతర భాగస్వాములతో జరిపిన ముఖాముఖిలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడం సులభతరమైందని, అయితే దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర విలువ, మార్కెట్ సౌలభ్యం, పరిశ్రమలతో బలమైన అనుసంధానం అవసరమని చెప్పారు. పరిశోధనా సంస్థలు, ప్రైవేటు రంగం మధ్య లోతైన భాగస్వామ్యం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఆవిష్కరణలు వినియోగదారుల డిమాండుకు అనుగుణంగా ఉండాలని, ముఖ్యంగా తినడానికి సిద్ధంగా ఉన్న, సులభంగా తయారు చేసుకునే ఆహారవిభాగాలపై దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు.

అత్యాధునిక సాంకేతిక రంగాలలో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని విస్తరించడానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని మంత్రి వివరించారు. పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో రూపొందించిన కొత్త నిధుల లభ్యత మార్గాలు, సంస్థాగత మద్దతు వ్యవస్థలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. శాస్త్రీయ సంస్థలు తమ సాంకేతికతలపై అవగాహన కల్పించడానికి, వాటి వినియోగాన్ని మెరుగుపరచడానికి డిజిటల్ వేదికలు, ప్రచార వ్యూహాల ద్వారా తమ పరిధిని విస్తరించుకోవాలని చెప్పారు. అదే సమయంలో బయోటెక్నాలజీ, అంతరిక్ష రంగం, ప్రత్యేక పోషకాహార విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉండాలని ఆయన ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో నాలుగు అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరగడమే కాకుండా.. సీఎఫ్‌టీఆర్ఐ స్వయంగా అభివృద్ధి చేసిన రెండు ఉత్పత్తులను కూడా ప్రారంభించారు. ఇది పరిశ్రమలతో నిరంతర భాగస్వామ్యాన్ని, స్వదేశీ సాంకేతికతల వాణిజ్యీకరణను సూచిస్తోంది. ఆవిష్కరణలను విస్తరించడానికి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఇటువంటి సహకారాలు అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.

సంస్థ స్థాపించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని, దాని పరిశోధనా వారసత్వాన్ని, సాంకేతిక సహకారాన్ని వివరించే ప్రచురణల సముదాయాన్ని విడుదల చేశారు. ఇందులో ఒక కాఫీ టేబుల్ పుస్తకం, పరిశోధన, అభివృద్ధి విజయాల సంకలనం, ఒక ఫోటో యాత్ర,సంప్రదాయ వంటకాల సేకరణ ఉన్నాయి. ఈ కీలక సందర్భానికి గుర్తుగా ఒక స్మారక పోస్టల్ కవరు, చిత్ర పోస్టుకార్డును కూడా ఆవిష్కరించారు.

ఈ ప్రదర్శన సంస్థ ల్యాబ్ నుంచి మార్కెట్ వరకు ప్రస్థానానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. ఇందులో సీఎఫ్‌టీఆర్ఐ, దానిలైసెన్సుదారులు అభివృద్ధి చేసిన సాంకేతికతలు, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తులు, అంకుర సంస్థల ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఇప్పటి వరకు 450కి పైగా సాంకేతికతలను అభివృద్ధి చేసి, వేలాది మంది లైసెన్సుదారులకు బదిలీ చేయడంతో ఈ సంస్థ ఆహార పరిశోధన, పరిశ్రమల సహకారం, ఉత్పాదక అభివృద్ధికి ఒక కీలక జాతీయ కేంద్రంగా ఆవిర్భవించింది.

ఈ బయోనెస్ట్ వ్యవస్థ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆసక్తిని ఆకర్షిస్తోందని అధికారులు తెలిపారు. ఇక్కడి అంకుర సంస్థలు ప్రపంచ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, వాణిజ్యపరమైన మైలురాళ్లను అధిగమిస్తూ.. సాంకేతిక బదిలీలను విజయవంతంగా చేపడుతున్నాయి. అంతేకాకుండా ప్రత్యేక ఆహార అవసరాల కోసం రక్షణ రంగం వంటి వ్యూహాత్మక విభాగాలు కూడా ఈ ఆవిష్కరణల పట్ల ఆసక్తి చూపుతున్నాయి.

ఈ పరిణామాలన్నీ కలిసి పరిశోధన ఆధారిత విధానం నుంచి మార్కెట్-అనుసంధాన ఆహార ఆవిష్కరణ వ్యవస్థ వైపు మారుతున్న ధోరణిని సూచిస్తున్నాయి.

శాస్త్రీయ పరిశోధన, ఇంక్యుబేషన్ మద్దతు, పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని మేళవించిన ఒక సమగ్ర వేదికగా సీఎస్ఐఆర్-సీఎఫ్‌టీఆర్ఐ తనను తాను నిలబెట్టుకుంటోంది. భారత ఆహార శుద్ధి రంగంలో తదుపరి దశ వృద్ధిని నడిపించడంలో ఈ వేదిక కీలక పాత్ర పోషించనుంది.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి : మేక అశోక్ రెడ్డి

నల్గొండ, ఏప్రిల్ 6: రామన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి గత లోపాలను సరిదిద్దుకుని రైతాంగానికి నష్టం వాటిల్లకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాసంగి సీజన్ వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నదని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసి నిండిపోతున్నవని ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో గతంలో మాదిరిగా అకాల వర్షాల మూలంగా ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.తెలంగాణ పర్యాటకం

వెంటనే కొనుగోలు ప్రారంభిస్తే ఎలాంటి ఇబ్బంది జరగకుండా త్వరగా కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగం జరుగుతుందని దీనికోసం అధికార యంత్రాంగం చొరవ చూపాలన్నారు. నెలల తరబడి ధాన్యం రాశులు మార్కెట్ కేంద్రాల్లో నిలువ ఉండడంతో రైతులకు పట్టాల కిరాయి ఎక్కువై ధాన్యం తడిసి రంగు మారుతఉండడంతో రైస్ మిల్లు యజమాన్యం కోతలు విధించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఉందని ఆర్థికంగా రైతు నష్టపోవాల్సి వస్తుందన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలని మార్కెట్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, లారీల కొరత లేకుండా చూడాలన్నారు.

అలాగే ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికల్లా రామన్నపేట ప్రాంత రైతులకు నీరు అందివ్వాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా బోయిని ఆనంద్, మండల కార్యదర్శిగా గన్నెబోయిన విజయభాస్కర్, ఉపాధ్యక్షులుగా కందుల మల్లారెడ్డి, తాళ్లపల్లి జితేందర్, మండల కమిటీ సభ్యులుగా కొమ్ము అంజమ్మ, కరకంటి మల్లయ్య, బోల్ల వెంకన్న, దేవరపల్లి భిక్షం రెడ్డి, దాడి మల్లారెడ్డి, సిల్వర్ రాజు, తాడూరి కిష్టయ్య, కాకులారపు కల్పన, గంగాదేవి అంజయ్య, బండ జగన్మోహన్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

# తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఆ సంఘం రాష్ట్ర నాయకుడు కునుసోతు ధర్మతెలంగాణ పర్యాటకం



ఖమ్మం, ఏప్రిల్ 6:కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టానికి వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు కునుసోతు ధర్మ పిలుపునిచ్చారు. సోమవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని టేకులచెరువులో జరిగిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షించడం కోసం ఢిల్లీలో 13 నెలల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించి పోరాటం చేసి విజయం సాధించామన్నారు.

దేశంలో రైతు సంఘం ప్రధానంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర, పంటలకు బీమా సౌకర్యం కల్పించేలా డిమాండ్ చేస్తుందన్నారు. త్వరలో జరగనున్న రైతు సంఘం మహా సభలకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలో సర్పంచ్ బోళ్ల సైదమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, బోళ్ల శ్రీశైలం, కార్యదర్శి కందుకూరి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి పాండవుల రామనాథం, ఉపాధ్యక్షుడు కొమ్మరాజు సత్యనారాయణ, సభ్యులు నిమ్మల అప్పారావు, దామోదర్రెడ్డి, పుల్లారెడ్డి, బిక్షమయ్య, రాఘవమ్మ పాల్గొన్నారు.

# మొగ్ధుంపూర్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం..



ఆదిలాబాద్, ఏప్రిల్ 6:నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని మొగ్దుమ్ పూర్ లో సోమవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సర్పంచ్ తిరుమలేష్, బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమలేష్ మాట్లాడుతూ దేశ సమగ్రాభివృద్ధికి బీజేపీ ఎంతోకృషిచేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని ఎంతో కృషి చేస్తున్నారని బీజేపీ పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

దేశ సమగ్రత నైతిక విలువలు సంస్కృతి సంప్రదాయాలు కాపాడడం బీజేపీ పార్టీకే సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడంతో పాటు కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2045 లక్ష్యాలకు వ్యవసాయం కీలకం-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నంగారెడ్డి, ఏప్రిల్ 6, 2026(నేటి నిజం ప్రతినిధి ) ప్రజా పాలన?ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వాలంటీర్లు గా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం , జిల్లా లోని పటాన్చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వాలంటీర్‌గా శిక్షణ అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు . ఈ శిక్షణలో భూసార పరీక్షలు, పంటల ఎంపిక, పంటల సరళి మార్పులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం, అంతర్ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పిస్తున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రైజింగ్ తెలంగాణ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, అగ్రిటెక్ వినియోగాన్ని ప్రోత్సహించడం, లాభసాటి పంటలు, పంటల విలువ ,వృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రధాన ఆస్తి భూమి అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భూమి ఆరోగ్య పరిరక్షణపై రైతుల్లో అవగాహన పెంచడంలో సాయిల్ హెల్త్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయికి చేరేలా వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత దెబ్బతింటోందని మంత్రి పేర్కొన్నారు . పంటల మార్పిడి ద్వారా భూసారం పెంపొందించవచ్చని సూచించారు . రైతులు బయో ఫెర్టిలైజర్లు, సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు . అంతర్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల గుణాత్మకతను కూడా మెరుగుపరచవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రిక పద్ధతులు ,టెక్నాలజీ ఆధారంగా లాభదాయక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ ముఖ్య శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, కొండా లక్ష్మణ్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ఇక్రిశాట్ డైరెక్టర్జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లాడే, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు , వాలంటీర్లు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నల్గొండ, ఏప్రిల్ 6:ఎదల సంక్షేమవేే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ దేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన రూ.1,35,15,666 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు.


పాలకుర్తి మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ ,ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం అండగా నిలుస్తుందన్నారు.

పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. పార్టీల కచ్చితంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు.

# రుక్మారావుకు రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న పురస్కారం

-విద్యాభివృద్ధి, సామాజిక సేవకు గుర్తింపు

-15 ఏళ్ల విద్యార్థుల సేవకు దక్కిన రాష్ట్రస్థాయి గౌరవం




ఖమ్మం, ఏప్రిల్ 6: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఆదివారం వేడుకగా నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యాభివృద్ధి, సమాజ సేవలో విశేష కృషి చేసి, దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావుకి ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ దళితరత్న పురస్కారం లభించింది.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చైర్మన్ గా ఉన్న మహనీయుల జయంతోత్సవ కమిటీ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురస్కార ప్రధాన ఉత్సవంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు చేతుల మీదుగా రుక్మారావు దళితరత్న పురస్కారాన్ని అందుకున్నారు. కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి, హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సామాజిక అవగాహన కార్యక్రమాలు, యువతకు మార్గనిర్దేశకులుగా కృషి చేస్తున్నందుకుగాను ఈ దళితరత్న పురస్కారం లభించింది.

ఈ సందర్భంగా దళితరత్న పురస్కారం అందుకున్న కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని, సమ సమాజ స్థాపన కోసం తన వంతుగా కృషి చేస్తానని, పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని, విద్యాభి వృద్ధికి కృషి చేస్తానని తెలియ జేశారు. దళితరత్న పురస్కారం అందుకున్న కోటపాటి రుక్మారా వును షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జాయింట్ డైరెక్టర్ బి..శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు, సూపర్నెంట్స్ అలీముద్దీన్, బాలసానిరెడ్డి, ఏ ఎస్ సి డి ఓ మోహన్, కళ్యాణ్, అల్లిబిల్లి మహేందర్, ఉత్సవ కమిటీ బాధ్యులు జి.చెన్నయ్య, కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల పరుశు రామ్ తదిత రులు ప్రత్యేకంగా అభినం దించారు. దళితరత్న అవార్డు అందుకున్న రుక్మారావును ఖమ్మం ఎన్ ఎస్ సి కాలనీ ఎస్సీ బి బాలు ర వసతి గృహ సిబ్బంది, విద్యా ర్థులు, హెచ్ డబ్ల్యు ఓలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ జిల్లా నాయకులు, టీఎన్జీవోస్ నాయకులు, టీజీవోస్ నాయకులు పలు ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజాసంఘాల నాయకుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# మండెల గూడెంలో చలివేంద్రం ప్రారంభం..



జనగాం ఏప్రిల్ 6:వేసవికాలంలో ప్రజల దాహం తీర్చేందుకు రఘునాథపల్లి మండలం మండలగూడెం (ఆటో స్టాండ్) పాల కేంద్రం దగ్గర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈచలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ డ్యాగల రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు.

వివిధ పనుల కోసం ఇంటి భయటకు వెళ్లే ప్రయాణికులకు, ప్రజలకు, మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో మందికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రంమలో పంచాయితీ కార్యదర్శి రమేష్. కరోబర్ శంకర్ వార్డ్ నెంబర్ ముప్పిడి లక్ష్మణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# “ఇట్లు మీ విధేయుడు” భమిడిపాటి

భమిడిపాటి రామగోపాలం (ఫిబ్రవరి 6, 1932 – ఏప్రిల్ 7, 2010) గా తెలుగు రచయిత, పత్రికా సంపాదకులు.


విజయనగరం జిల్లా పుష్పగిరిలో 1932 ఫిబ్రవరి 6న జన్మించారు. తండ్రి సూర్య నారాయణ ఎలిమెంటరీ స్కూల్ టీచర్. అమ్మ సూరమ్మ. ఇద్దరు తమ్ముళ్లు. ఉద్యోగ రీత్యా తండ్రి వివిధ ఊళ్లు తిరిగారు. విజయ నగరంలో స్థిరపడ్డారు. ఐదో తరగతి వరకు నాన్న ఇంటి దగ్గరే చదువు. అలమండ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో ఆరో తరగతి. 1951లో బీ.ఏ. భాగల్‌పూర్ యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (ఇంగ్లిషు), ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఏ. (తెలుగు) చేశారు. విజయనగరం సత్రంలో ఉచిత భోజనం చేస్తూ, పిల్లలకు ట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించి, అది ఇంటికి ఇస్తూ చదువుకున్నారు.

1951లోనే విజయ నగరంలోనే సెన్సస్ ఆఫీసులో చెకర్‌గా ఉద్యోగ జీవితం మొదలైంది. అప్పటి మద్రాసు సర్వే విభాగంలో గుమస్తాగా, సర్వేయర్‌గా, హెడ్ సర్వేయర్‌గా పనిచేశారు. వివిధ ప్రదేశాలు తిరిగారు. 1967లో నర్సరావుపేటలో ఉద్యోగం చేశారు. అప్పటికే రచనా వ్యాసంగంలో ఉండటం, రేడియో స్టేషన్‌కు వెళుతుండటం వంటి వ్యాపకాల వల్ల తరచూ విజయవాడలో ఉండేవారు.

నిజామాబాద్ జిల్లా బోధన్‌కు బదిలీ అయ్యారు. కాఫీ అన్నా, ఆంధ్ర పత్రిక పత్రి కన్నా, రేడియో అన్నా ప్రాణం. ఉద్యోగానికి సెలవు పెట్టి బెజవాడ వీధుల్లో తిరుగుతూ నార్ల వెంకటేశ్వరరావు కంటబడ్డాడు. ఆయన అక్కడిక్కడే ఉద్యోగం ఇచ్చి ఆంధ్ర జ్యోతిలో ఎడిటర్ పురాణం సుబ్రహ్మణ్యశర్మకు అసిస్టెంట్‌గా నియమించాడు. 1967 నుంచి 68 వరకు అక్కడ పనిచేశారు. 1985–86 మధ్య మద్రాసు నుంచి వెలువడే ఉదయ భారతి పత్రిక ఎడిటర్‌గా చేశారు. 1974లో విశాఖ పోర్టులో చేరి, 1990లో ఉద్యోగ విరమణ చేశారు. 1974–78 మధ్య ‘ఈనాడు’ కల్చరల్ రిపోర్టర్‌గా పనిచేశాడు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లకూ కొన్నాళ్లు పనిచేశారు.

భమిడిపాటి చాలా చమత్కారులు. ముక్కుకు సూటి వ్యక్తి. ఆయన కథలు వ్రాసే తొలినాళ్ళలో ఒక పత్రిక ఆయన కథను ప్రచురించి పారితోషికం 3 రూపాయలు ఆయనకు పంపలేదట! వెంటనే ఆయన ఆ పత్రికాఫీసుపై కోర్టుకెళ్ళారు.

“రచయిత ఎంతో సమయాన్ని వెచ్చించి బుర్ర చించుకొని మీకు పంపిస్తే, మీరు దాన్ని అచ్చేసి అమ్ముకొని సంపాదించు కొన్నప్పుడు దానిలో ఒక్క మూడు రూపాయలు పారితోషికాన్ని అతనికి పంపలేరా? ఆ వ్యక్తి కొత్త రచయిత అయితే మాత్రం నిర్లక్ష్యం చేస్తారా.. “ అని కోర్టు తీర్పు యిస్తూ, ఈ కేసుకు చెందిన కోర్టు ఖర్చులు కూడా ఆ పత్రికా కార్యాలయం చేత యిప్పించింది.




ఏప్రిల్ 7...భమిడిపాటి రామగోపాలం వర్ధంతి

78 ఏళ్ళ వయసులో రెండు కాళ్లు వేళ్లూ పడిపోయినా సహాయకులకు మౌఖికంగా చెబుతూ సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ వల్ల రెండు కాళ్లు పని చేయలేదు. 2004 నుంచీ కాలివేళ్లు, చేతి వేళ్లకు తిమ్మిరి. ఇంటా, బయటా చక్రాల కుర్చీలోనే. అయినా సాహితీ వ్యాసంగాన్ని మానలేదు. ఆరు కథా సంపుటాలు, మూడు నవలలు వెలువరించారు. తన ఆత్మకథను ‘‘ఆరామ గోపాలమ్’’ పేరుతో సచిత్రంగా ప్రచురించారు. ప్రముఖ వ్యక్తులు, సంస్థలపై 17 సావనీర్లు రూపొందించారు. మిత్రుడి జ్ఞాపకార్థం నెలకొల్పిన జ్యేష్ఠ లిటరరీ ట్రస్ట్ తరఫున అనేక పుస్తకాలు ప్రచురించారు. ‘ఇట్లు మీ విధేయుడు’కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకున్నారు.

1980 – నేనెందుకు వ్రాస్తున్నాను... వ్యాస సంపుటికి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం (అత్తలూరి నరసింహారావుతో కలిసి), 1991 – ఇట్లు మీ విధేయుడు గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించాయి.

2010 ఏప్రిల్ 7 న భమిడిపాటి రామగోపాలం (భరాగో) విశాఖ నగరంలో కృష్ణా కళాశాల సమీపంలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు.

ఎవరూ ఊహించలేని ఆయన శరీరానికున్న సమస్యలు, మొరాయించే చేతి వేళ్ళు, కదలని కాళ్ళు, కదలికకు సహకరించని శరీరం, చెప్పినమాట వినని గుండె, ఇంకా ఇలా ఎన్నెన్నో సమస్యలు, నిత్య జీవిత పోరాటాలు. ఒక్క మెదడు చురుకుగా పనిచేస్తే చాలు... ఎన్ని రుగ్మతలనయినా జయించవచ్చని నిరూపించి చూపిన ధృఢ చిత్త వ్యక్తి ఆయన. జీవితాన్ని ఎదిరించి, శాసించి, కష్టానికీ, నష్టానికీ లొంగక– తన షరతులమీదే జీవికని నడిపించి– హఠాత్తుగా, ఠీవిగా, గర్వంగా వెళ్ళిపోయిన ఓ “ఉద్యమం” అయన. ఎందరికో స్ఫూర్తిని కలిగించిన హాస్య రచయిత భమిడిపాటి.

నేను సున్నా నుంచో... మరీ చెప్పాలంటే మైనస్ నాలుగు నుంచో జీవితం మొదలు పెట్టాను. పేదరికం చాలా గొప్పది. అది పని చేసే ఉద్దేశం కలుగ చేస్తుంది.

”నేను నా జీవితాన్ని సంపూర్ణంగా జీవించాను. సంతోషంగా బతికాను. బతికినంత కాలం పనిచేస్తూ ఉండటమే నా లక్ష్యం.

సాహితీ రంగంలో నాకంటే ఘనులు చాలా మందే ఉన్నారు. కానీ నా ప్రత్యేకత నాకుంది. నాకు భోజనం, దుస్తులు, ధనం మీద ఆసక్తి తక్కువ. అందుకే ఇంత సంతోషంగా ఉండగలుగు తున్నాను. జీవితాన్ని తేలిగ్గా తీసుకోవాలి”. భమిడిపాటి పై వాక్యాలు చూస్తే, ఆయన వ్యక్తిత్వం, జీవితంలో సంతృప్తితో బ్రతికిన తీరు స్పష్టం అవుతుంది.



–రామ కిష్టయ్య
సంగన భట్ల,
9440595494

# గుండ్లపల్లి స్టేజ్ వద్ద బిజెపి జెండా గద్దే ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## –సిద్ధాంతమే బీజేపీ స్ట్రెంత్... క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి...



కరీంనగర్, ఏప్రిల్ 6:(నేటినిజం ప్రతినిధి) గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం రోజున బిజెపి జెండా గద్దే ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను కేంద్రమంత్రి బండి సంజయ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తో నే ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని , క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేని శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. పార్టీ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆకాంక్షించినట్టు అర్హులైన పేద వారందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదం బిజెపి విధానమన్నారు. దేశ ప్రజలాంత బిజెపి పై ఎనలేని విశ్వాసం తో ఉన్నారని, అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు.,. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లడానికి కృషి చేయాలన్నారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైహిపాల్ రెడ్డి , పుల్లెల పవన్ కుమార్ ,సొల్లు అజయ్ వర్మ ,ముత్యాల జగన్ రెడ్డి ,సోమరాజు రెడ్డి ,పకిడి మహేందర్, పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.

# ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి పాల్వంచ బస్టాండ్ పరిశీలన

ఖమ్మం, ఏప్రిల్ 6: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి సోమవారం పాల్వంచ బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ మార్గం గుండా వెళ్తూ ఆయన పాల్వంచ బస్టాండ్‌లో ఆగి బస్టాండ్‌లో ఉన్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. బస్టాండులో మలమూత్ర విసర్జన శాలలు సక్రమంగా పని చేయడం లేదని, అలాగే వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్టాండ్ సక్రమంగా లేదని దాన్ని పూర్తిస్థాయిలో బాగు చేయించాలని, పాల్వంచ బస్టాండ్ లోకి ప్రయాణికులు వచ్చి పోయేందుకు, వాహనాలు తీసుకుని లోపలికి రావాలన్నా పలు ఇబ్బందులు పడుతున్నారని విషయంపై బీఆర్ఎస్ కార్పొరేటర్ సింధు తపస్వి ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. తెలంగాణ పర్యాటకం అలాగే సామాజిక సేవా కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాస్ బూర్గంపాడు బస్టాండ్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైతే భద్రాచలం పేపర్ బోర్డు వాళ్లతో మాట్లాడి బస్టాండుకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెప్పించాలని కోరారు. ఆర్టీసీ ఎండీ వస్తున్న విషయం తెలుసుకుని పాల్వంచలోని కార్పొరేటర్లు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఖమ్మం డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య, కొత్తగూడెం డిఎం రాజ్యలక్ష్మి, పలువురు అధికారులు హాజరయ్యారు.

# బిజెపి సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



కరీంనగర్, ఏప్రిల్ 6:(నేటి నిజం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని టవర్ సర్కిల్ లో 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. కరీంనగర్ సెంట్రల్ జోన్ లోని బిజెపి రాష్ట్ర, జిల్లా జోన్ నాయకులు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు , బిజెపి కుటుంబ సభ్యులందరికీ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. 1980 ఏప్రిల్ 06 తేదీన అటల్ బీహార్ వాజ్ పాయ్ నేతృత్వంలో ఏర్పడిన బిజెపి దేశభక్తి, జాతీయవాదము, ఏకాత్మత మానవతావాదము , అంత్యోదయం మార్గంలో ప్రయాణిస్తుందన్నారు.. దేశభక్తి, జాతీయభావము కలిగిన కార్యకర్తలు బిజెపిలోనే ఉంటారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు రాజకీయ విలువలతో పాటు, సామాజిక స్పృహ సేవా తత్పరత కలిగి , పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, కే పీ చంద్ర, గొట్టేముక్కుల ఉమారాణి ,తాటి ప్రభావతి, జిల్లా కోశాధికారి వైద రామానుజం నాయకులు లడ్డు ముందడ, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైబర్ రక్షణ వ్యవస్థ బలోపేతానికి 63మూయా మరియు సైబర్‌సెక్ ఇండియా ఎక్స్‌పో 2026 వ్యూహాత్మక భాగస్వామ్యం



హైదరాబాద్, ఏప్రిల్ 6: దేశంలో పెరుగుతున్న సైబర్ ముప్పుల నేపథ్యంలో, సైబర్ భద్రతా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ‘63మూయా సైబర్‌టెక్’ సంస్థ, ‘సైబర్‌సెక్ ఇండియా ఎక్స్‌పో 2026’తో తన వ్యూహాత్మక టైటిల్ భాగస్వామ్యాన్ని వరుసగా రెండో ఏడాది కూడా పునరుద్ధరించుకుంది. ఏప్రిల్ 23–24 తేదీల్లో ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ ఎక్స్‌పో, ప్రభుత్వ విధాన నిర్ణేతలు, సీఐఓలు (అమోబ), మరియు భద్రతా నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుంది. ఈ సందర్భంగా మీడియా ఫ్యూజన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తాహెర్ పత్రావాలా మాట్లాడుతూ, “భారత దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ 2030 నాటికి $1 ట్రిలియన్ మార్కును చేరుకుంటుందని అంచనా వేస్తున్నాము. 900 మిలియన్లకు పైగా ఇంటర్నెట్ విని యోగదారులతో డేటా మార్పిడి విపరీతంగా పెరుగుతున్న తరుణంలో, వ్యాపార విశ్వసనీయతను కాపాడటానికి సైబర్ సెక్యూరిటీ అత్యంత కీలకం. 63 SATS తో మా భాగస్వామ్యం నేటి సంక్లిష్టమైన ముప్పులను ఎదుర్కోవడానికి అవసరమైన పరిష్కారాల గురించి చర్చించేందుకు ఒక బలమైన వేదికను అందిస్తుంది,’’ అని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ వంటి కొత్త నిబంధనలకు అనుగుణంగా సంస్థలు తమ రక్షణ వ్యవస్థలను ఎలా మార్చుకోవాలో చర్చిం చనున్నారు. 63SATS సైబర్‌టెక్ మేనేజింగ్ డైరెక్టర్, అఖా డ అమో శ్రీ నీహార్ పథారే మాటాడుతూ, “భారతదేశం డిజిటల్ గవర్నెన్స్‌లో కొత్త శకంలోకి ప్రవేశిస్తోంది. డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ ఫ్రేమ్‌వర్క్ అమలుతో, సంస్థలు జవాబుదారీతనం మరియు నిబంధనల విషయంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది. ఈ వాతావరణంలో సైబర్ సెక్యూరిటీ అనేది కేవలం సాంకేతిక అంశం మాత్రమే కాదు, అది రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు వ్యాపార స్థితిస్థాపకతకు ఒక ముఖ్యమైన స్తంభం. నియంత్రణ ఆదేశాలకు అనుగుణంగా సురక్షితమైన మరియు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా డిజిటల్ వ్యవస్థలను నిర్మించడమే మా ప్రాధాన్యత,” అని వివరించారు.

# సైబర్ నేరగాళ్లు కొత్త తరహ నేరాలకు పాల్పడుతున్నారు : ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజశేఖర్

కాచిగూడ,ఏప్రిల్ 6 : సైబర్ నేరగాళ్లు కొత్త తరహ నేరాలకు పాల్పడుతున్నారని, వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజశేఖర్ సూచించారు. బర్కత్‌పుర హౌజింగ్‌బోర్డు పార్క్‌లో సైబర్ నేరగాళ్ల పట్ల కాలనీవాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాచిగూడ సీఐ హాజరై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఆర్థిక పరమైన లావాదేవీల వివరాలు ఫోన్‌లో అడిగితే ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని కోరారు.

మోసపూరితమైన యాప్‌లను నమ్మవద్దని, ఉద్యోగం కోసం గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులు చెల్లించాలని అడిగితే అది మోసపూరితమైందని గుర్తించాలని సూచించారు.

# ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు రూపొందించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, ఏప్రిల్ 6: విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థులకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మతులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు.

వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్ధతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుం దని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ రూబీ, ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి : గనిగళ్ల వీరస్వామి

ఖమ్మం, ఏప్రిల్ 6: ఈ నెల 4వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యుడు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఇన్‌చార్జి గనిగళ్ల వీరస్వామి కోరారు. సోమవారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుత పరిస్థితులు సామాన్య ప్రజలకు అనుకూలంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండి, రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలపై భారంగా మారుతున్నాయని విమర్శించారు. రైతు చట్టాలు, కార్మిక కోడ్‌లు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని తెలిపారు.

ఇంకా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ప్రజల ఆస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు, కార్మికులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు. భూమి హక్కులు, ఉపాధి, విద్య, వైద్య రంగాల్లో మెరుగుదల కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తామని. ప్రజలందరూ తమ వంతు సహాయం అందించి ఈ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కొట్టడం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వట్టి కొండమల్లికార్జున్, రుద్రంపూర్ సిపిఐ పార్టీ సెక్రటరీ తోటరాజు రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**